నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
ఆదివారం అక్టోబర్ 22, 2023 www.navatelangana.com

ప్రభుత్వ సంక్షేమ పథకాలే గెలుపుకునాంది : ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నెక్కొండ

అన్నివర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను చేర్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నెక్కొండ మండలంలోని బంజరుపల్లి, అజ్మీరా మంగ్యాతండా,తోపనపల్లి,పెద్దకోర్పోలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు శనివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమేష్, జెడ్పీటీసీ సరోజనా హరికిషన్, మారం రాము, జలగం సంపత్‌రావు, సూరయ్య, సోమయ్య, రవీందర్ రెడ్డి, శివ కుమార్, చెన్నకేశవ రెడ్డి, వాగ్య నాయక్, రాజిరెడ్డి, రవి, సారంగం, వంశీ, సురేష్, సంతోష్ పాల్గొన్నారు.

కుష్టు రహిత జిల్లాగా మార్చుదాం



నవతెలంగాణ-మట్టెవాడ

హనుమకొండ జిల్లాను కుష్టు రహిత జిల్లాగా మార్చాలని రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ లెప్రసీ డాక్టర్ రవీంద్రనాయక్ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పిహెచ్‌సీ లెప్రసీ ప్రోగ్రాం నోడల్ సూపర్వైజర్, ప్రోగ్రాం అధికారుల తో జిల్లా కార్యాలయంలో శుక్రవారం సా యంత్రం నిర్వహించిన సమీక్షా సమావే శంలో డాక్టర్ రవీంద్రనాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేసే ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే చేసినప్పుడు స్పర్శ లేని మొద్దుబారిన మచ్చల గురించి తెలుసుకోవాలని అలాంటి కేసులు లభించినప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి దష్టికి తీసుకువెళ్లి వారికి సరైన చికిత్స అందించాలని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్‌మోహన్‌రావు, హెచ్ఈఓ శ్రీనివాస్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్లు సతీష్ రెడ్డి, కొమురయ్య, ప్రభాకర్, గోపాల్‌రెడ్డి, లెప్రసీ నోడల్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈవీఎంల పరిశీలన



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సమక్షంలో శనివారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ గోడౌన్ లలో భద్రపరిచిన ఈవీఎం, వివి ప్యాట్‌లను అధికారుల బృందం వివిధ పార్టీల ప్రతినిధులు పరిశీలించారు. కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్ రావు, బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్‌లతోపాటు గుర్తింపు పొందిన ఇతర రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ ప్రావీణ్య గోడౌన్ ప్రధాన ద్వారం వద్ద సీజ్ చేసిన తాళాలను తీసి బాక్సులను పరిశీలించారు. అనంతరం నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గం పోలింగ్ బూతులను రాండం ద్వారా కేటాయించిన ఈవీఎం, వీవీప్యాట్‌లను గోడౌన్‌ల నుండి బయటకు తీసి నియోజకవర్గాల వారీగా కేటాయించిన ప్రకారం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా పోలింగ్ సమయాలలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, ఈవీఎంలపై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించి, వారికి విశ్వాసం కల్పించాలని కలెక్టర్‌ను రవీందర్‌రావు కోరారు.

పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ



నవతెలంగాణ-మట్టెవాడ

పరిసరాలను శుభ్రంగా ఉంచి ప్రజలకు వ్యాధులు ప్రభలకుండ పారిశుద్ధ పనులు నిర్వహిస్తున్న కార్మికుల బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నదని బీఆర్‌ఎస్ నాయకులు, లయన్స్‌క్లబ్ పూర్వఅధ్యక్షులు గందె నవీన్ అన్నారు. దసరా పండగ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ వారి ఆధ్వర్యంలో 28వ డివిజన్ లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ పోతన అధ్యక్షుడు లయన్ పోరండ్ల రత్నాకర్ రావు ఆధ్వర్యంలో మహిళలకు చీరలు మగవారికి నూతన వస్త్రాలు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన చేతుల మీదుగా నూతన వస్త్రాలు పంపిణీ చేశారు అనంతరం మాట్లాడుతూ కరోనా సమయంలో మనకు పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు మనం ఎప్పటికీ మర్చిపోలేమని, పరిసరాలు బాగుంటేనే ప్రజలు బాగుంటా రని దానికోసం పారిశుద్ధ్య కార్మికుల దైనందిన పరిశ్రమ సమాజానికి ఎంతైనా అవసరమని అలాంటివారిని సత్కరించుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ సభ్యులు, స్థానిక నాయకులు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి కొరతతో ప్రజల ఇబ్బందులు



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని కోనాపురంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ పరిధిలోని మూడు వార్డుల్లో నీటి కొరత కొనసాగుతుంది. ఇన్ని రోజులపాటు మిషన్ భగీరథ నీటితో కొనసాగించిన ప్రజలు ఇటీవల మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో ప్రజలు ప్రతిసారి తీవ్రఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ కేవలం తాగు నీటికిమాత్రమే కానీ కోనాపురం గ్రామపంచాయతీ పరిధిలోని మూడు వార్డులకు సంవత్సరాలుగా మిషన్ భగీరథ నీటినీ ప్రజలకు సరఫరా చేస్తున్నారు... కనీసం మిషన్ భగీరథ నీటితోనైనా రోజులు గడుస్తున్నాయని ప్రజలు అనుకుంటుండగా, అప్పుడప్పుడు కలిగిన అంతరాయాల వల్ల ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. జీపీ నుండి మాకు యధావిధిగా నల్ల నీరు కావాలని ఎన్ని సార్లు అడిగిన అధికారులు, కార్యదర్శి పట్టించుకోవడంలేదని, గ్రామపంచాయతీ నిధు లు కేవలం సిసిరోడ్లకే వాడుతున్నారని, గ్రామంలో శానిటైజేషన్ పనులు కూడా పూర్తిగా చేయడంలేదని గ్రామ ప్రజలు, యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అన్నిరంగాల్లో వెనుకబడిన ఎరుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్రంలో దాదాపు 8లక్షల జనాభా కలిగిన ఎరుకలు విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు రాజకీయరంగంలో అత్యంత వెనుకబడి ఉన్నారని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు అన్నారు. శనివారం కాశిబుగ్గలోని వీకర్స్ కాలనీలో తెలంగాణ ఎరుకల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు కేతిరి రాజశేఖర్ అధ్యక్షతన ఉమ్మడి వరంగల్, కరీంనగర్, అదిలాబా ద్ జిల్లాల ఎరుకల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో లోకిని రాజు, 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్క ర్‌లు హాజరై మాట్లాడు తూ గతంలో ఏ ప్రభుత్వం తెలంగాణ ఆదివాసి ఎరుకల ప్రజలను గుర్తించిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పల్లకొండ ప్రభాకర్, ఓని సదానందం, కోనేటి రాజు, పల్లకొండ హరి కుమార్, లోకిని సమ్మయ్య, మానుపాటి రమేష్, కంప శ్రీనివాస్, కూతడి శ్రీనివాస్, మానుపాటి మల్లేశం, రేవెల్లి రాజ లింగు, కుతాడి కుమారస్వామి, బండి సమ్మయ్య, కేతిరి రాజు, కేమసా రం రాజు, కేతిరి సారయ్య, మల్లయ్య, రంజిత్, కొమురయ్య, విజయభాస్కర్, సదానందం, మహిళా నాయకులు కేతిరి సమ్మక్క, సరోజన, సు జాత తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

- వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా









నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పోలీసు అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూనే వారి స్ఫూర్తిగా విధుల్లో రాణిస్తూ ప్రజలకు సేవలందించాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు. శనివారం హన్మకొండ కమిషనరేట్‌లో పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసు మహానుభావులు, పోలీసు అమరవీరులని కొనియాడారు. విధి నిర్వహణలో త్యాగంచేసిన పోలీసులను మన గుండెల్లోనే వుంటారన్నారు. గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన 189 మంది పోలీసు అమరవీరుల పేర్లను క్రైమ్ డీసీపీ దాసరి మురళీధర్ చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ సీపీతోపాటు వరంగల్ జిల్లా న్యాయమూర్తి రాధాదేవి, కలెక్టర్లు సిక్తాపట్నాయక్, పి.ప్రావీణ్య, గ్రేటర్‌వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్‌బాషా, డిసిపిలు మురళీధర్, రవీందర్‌తోపాటు అదనపు ఏసిపిలు, ఏసిపిలు, ఇన్స్‌పెక్టర్లు, పోలీసు అమవీరుల కుటుంబ సభ్యులు, పోలీసు అధికారుల సంఘం తదితరులు పాల్గొని అమరవీరులస్థూపం వద్ద పుష్పగుచ్ఛాలుంచి ఘనంగా నివాళులర్పించారు. విధుల్లో మరణించిన పోలీసు అమరవీరులకోసం వారి కుటుంబసభ్యులు, పోలీసు సిబ్బంది రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. తొలుత మిషన్ ఆసుపత్రి నుండి పోలీసు కమిషనరేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు లక్ష్యం

- సమీక్షా సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య




నవతెలంగాణ-వరంగల్

జిల్లాలో ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో ధాన్యం కొనుగోలు, కాటన్ కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోమొత్తం 199 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 2లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. 50 లక్షల గన్నీ బ్యాగుల అవసరం ఉంటుందన్నారు. 2,715 టార్పాలిన్లు, 177 పాడీక్లీనర్‌లు, 189 తేమ కొలిచే మెషీన్‌లు, 364 ఎలక్ట్రానిక్ తూకం మెషీన్ లు అందుబాటులో ఉన్నా యని వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని అన్నారు. సద్వినియోగం చేసుకోవాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ అగ్నిమాపక శాఖ నిబంధనలు పాటించాలని చెప్పారు. 2021-22లో 5వేల మెట్రిక్‌టన్నుల ధాన్యం సంబంధిత మిల్లర్స్ డిఫాల్టర్‌గా ఉన్నారని ఆ సంఖ్యను గణనీయంగా తగ్గించే విధంగా మిల్లర్స్ దష్టి పెట్టాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని, రవాణా విషయంలో ఎలాంటి అసౌకర్యం జరగకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికపుడు వాహనాల్లో రైస్‌మిల్లులకు తరలించాలని, సరిప డా వాహనాలు అందుబాటులో ఉండేలా చూసు కోవాలని సూచించారు. అనంతరం కాటన్ కొను గోలుపై కలెక్టర్ సమీక్షిస్తూ పత్తి రైతులకు కనీస మద్దతు ధర రూ.7,020 కల్పించడం జరిగిందన్నారు. పత్తిరైతులు పత్తిని కొనుగోలు కేంద్రా లకు తీసుకువచ్చే క్రమంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఆధార్ అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాకు మాత్రమే డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా జిల్లాలో పత్తి సాగు చేసిన రైతుల వివరాలను మండల వ్యవసాయ అధికారుల ద్వారా నివేదికలు తయారు చేయాలని అన్నారు. లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్ ద్వారా జిన్నింగ్ మిల్లుల కాంటాలను పరిశీలించి దవీకరించాలన్నారు. ఈ సమీక్షలో టీఎస్‌సీఎస్‌ఎల్‌సీ జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాళ్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందర్‌కుమార్, డీఆర్డీఓ సంపత్‌రావు, డీసీపీ రవీందర్, లీగల్ మెట్రాలజీ అధికారి ప్రవీణ్ కుమార్ , జిల్లా కోపరేటివ్ అధికారి సంజీవరెడ్డి, ఎఫ్‌సీఐ మేనేజర్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాచాతి గ్రామస్తుల పోరాటం అభినందనీయం





నవతెలంగాణ-మట్టెవాడ

సామూహిక అత్యాచారానికి గురై న్యాయం కోసం పోరాడి అమాయకత్వానికి పాల్పడిన దుండగులపై న్యాయ పోరాటం చేసి విజయ సాధించిన తమిళనాడు రాష్ట్ర వాచాతి గ్రామ మహిళల పోరాటం అభినందనీయమని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. మాలోత్ ప్రత్యూష అధ్యక్షతన శనివారం ఖిలా వరంగల్ మండలం ఆర్టీసీ జంక్షన్ సీఐటీయూ కార్యాలయంలో జరిగిన అభినందన సభకు ముఖ్య అతిథులుగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమార్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మాలోత్ సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి బాబులు హాజరై మాట్లాడుతూ సామూహిక అత్యాచారం చేసి గ్రామ ప్రజలపై కనికరం లేకుండా అమాయకత్వాలకు పాల్పడిన గ్యాంగ్ రేప్ నేరస్తులపై వాచాతి వీరమహిళలు అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించారని వారి పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. న్యాయ పోరాటం చేసి మహిళలు విజయం సాధించారని మద్రాస్ హైకోర్టు నేరస్తులైన పోలీసు, అటవీ , రెవెన్యూ అధికారులను శిక్షించిందని అత్యాచార బాధితులకు రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించిందన్నారు. బాధితులైన ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కూడా కోర్టు ఆదేశించిందని అంతేకాకుండా సంబంధిత కలెక్టర్, సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ జిల్లా అటవీ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించిందన్నారు. తమిళనాడు ప్రభుత్వం వీరిపై తక్షణం చర్యలు తీసుకోవాలని నిర్ణయించిందన్నారు.

1992 జూన్ 20వ తేదీన అటవీ, పోలీసు, రెవెన్యూ, అధికారులు ఎర్రచందనం స్మగ్లర్లను వెతకటానికి వాచాతి గ్రామంలోకి ప్రవేశించి గ్రామంలోని వారికి ఎర్రచందనం స్మగ్లింగ్‌తో ఎలాంటి సంబంధం లేనప్పటికీ అధికారులు తప్పుడుగా వ్యవహరించారని. ఈ అధికారులు క్రూరంగా గిరిజనులపై విరుచుకపడి ఇండ్లను, ఆహార పదార్థాలను, పశువులతో సహా బావులను సైతం ధ్వంసం చేశారని, వీరు అంతటితో ఆగకుండా 18మంది మహిళలను క్రూరంగా సామూహిక అత్యాచారం చేశారని అన్నారు. 1992 నుండి2011 వరకు ఏఐకేఎస్, తమిళనాడు ట్రైబల్ అసోసియేషన్, ఐద్వా, వ్యవసాయ కార్మిక, సిపిఐ (ఎం) నాయకత్వంలో సుదీర్ఘ పోరాటం జరిగిందని. దీంట్లో 269మంది దోషులను గుర్తించగా ఈమధ్య కాలంలోనే 54 మంది దోషులు మరణించగా,. మిగతా 126 మంది అటవీ సిబ్బంది, 84 మంది పోలీసు 5 మంది రెవెన్యూ అధికారులు దోషులుగా న్యాయస్థానం గుర్తించిందన్నారు. భారతదేశ న్యాయ చరిత్రలోనే ఇది ఒక మైలురాయిగా గుర్తింపు పొందిన తీర్పుగా ఉంటుందని తీర్పుపై దోషులు చేసుకున్న అప్పీల్లన్నింటినీ హైకోర్టు కొట్టి వేసిందని తెలిపారు. వాచాతి గ్రామ ప్రజల పోరాటం స్ఫూర్తివంతమైనదని. ఈ తీర్పు ప్రజలపై అరాచకాలకు పాల్పడేలాంటి అటవీ, పోలీసు రెవెన్యూ అధికారులకు హెచ్చరిక లాంటిదని అన్నారు. ప్రజా సంఘాలు 31 సంవత్సరాల చారిత్రాత్మక పోరాటంలో ముఖ్యమైన కీలక పాత్రను పోషించడం వలన దోషులు శిక్షించబడ్డారని పోరాడి విజయం దక్కించుకున్నందుకు ఈ తీర్పు చక్కటి ఉదాహరణ అని ప్రజా సంఘాల నాయకులు అన్నారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ఏరియా కార్యదర్శి ఉసిల్ల కుమార్, ఐద్వా అధ్యక్షురాలు మన్నూరి జ్యోతి, సిఐటియు ఏరియా కన్వీనర్ గణిపాక ఓదెల్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామ సందీప్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యురాలు ఎలిషా, కెవిపిఎస్ కమిటీ సభ్యులు అనుప, ప్రవీణ్, రాజు, ఐద్వా కమిటీ సభ్యులు దీప, కవిత, కోమల తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తినందించిన వాచాతి వీర మహిళల పోరాటాలు

నర్సంపేట : వాచాతి వీర మహిళల పోరాటాలు స్ఫూర్తినందిస్తాయని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొరబోయిన కుమారస్వామి అన్నారు. శనివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బెంబెలి మలహాల్ రావు అధ్యక్షతన నిర్వహించిన వాచతి వీర మహిళల అభినందన సమావేశంలో కుమారస్వామి మాట్లాడారు. 1992లో తమిళనాడు రాష్ట్రం ధర్మపురి జిల్లాలో ఆదివాసి గిరిజన గ్రామం వచతిపై ఎర్ర చందనం స్మగ్లింగ్ సాగిందన్నారు. స్మగ్లింగ్ నెపం నెట్టి పోలీస్, అటవీ అధికారులు, రెవెన్యూ సిబ్బంది దాడిచేసి పురుషులపై దాడులు చేయడమే కాకుండా పదుల సంఖ్యలో మహిళలపై అత్యాచారాలకు పాల్పడ్డారన్నారు. దోషులను శిక్షించాల్సిన ప్రభుత్వం అమాయక గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసి అమానుష చర్యలకు పాల్పడిందన్నారు. బాధిత మహిళలకు, గిరిజనులకు అండగా తమిళనాడు గిరిజన సంఘం, ఏఐకేఎస్, ఐద్వా, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం తదితర వామపక్ష ప్రజాసంఘాలు సుదీర్ఘ పోరాటం చేపట్టడం వల్ల దాదాపు 215 మంది దోషులకు మద్రాస్ హైకోర్టు శిక్ష విధించి బాధిత గిరిజన మహిళలకు న్యాయం చేసిందని గుర్త చేశారు. ఈ తీర్పు దేశం లోని దళిత గిరిజన బడుగు బలహీనవర్గాలకు బలం చేకూరుస్తుందన్నారు. వచాతి గిరిజనుల పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో వర్గ, సామాజిక అణిచివేతలపై పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, ఎస్‌కే. అన్వర్, పెండ్యాల సారయ్య, హన్మకొండ సంజీవ, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, బీ.లక్ష్మి, పాతకాల బాబు, గణిపాక విలియం కేరి, నర్సింహా రాములు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వని ఎమ్మెల్యే

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కంటే వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభివద్ధిలో వెనుకంజ లో నిలిచిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి విమర్శించారు. ప్రజా దీవెన యాత్రలో భాగంగా పశ్చిమ నియోజకవర్గంలోని 29వ డివిజన్లోని రామన్నపేట గాంధీ బొమ్మ నుండి ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తమరావు దాల్వీ, టిపిసిసి ఉపాధ్యక్షులు బి.శోభారాణితో కలిసి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. గంగపుత్ర సంఘం ఎస్సీ కాలనీ కుంటి భద్రయ్య టెంపుల్ వెంకటేశ్వర స్వామి టెంపుల్ పాపయ్యపేట చెమన్ మీదుగా ఓ‌ఎస్ నగర్ వరకు తిరుగుతూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ ఎమ్మెల్యేగా 15 సంవత్సరాల నుండి అభివృద్ధిలో వెనుక పడేశారని ఆరోపించారు. 29వ డివిజన్ ప్రజల పరిస్థితి అత్యంత దుర్భరంగా ఉందని వర్షం పడితే బయటికి వెళ్లే పరిస్థితి కళ్ళముందే కనిపించిందని అన్నారు. బీఆర్‌ఎస్ అధికారం చేపట్టినప్పటి నుండి హనుమకొండ, కాజీపేట, వరంగల్ ట్రైసిటీలు అభివద్ధికి నోచుకోలేదని పేద ప్రజలు అత్యంత దుర్భర పరిస్థితి అనుభవిస్తున్నారని ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఓరుగంటి పూర్ణ, బుద్ధ జగన్, ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్‌కుమార్, మైనారిటీ సెల్ జిల్లా చైర్మన్ మీర్జా ఆజీ జుల్లా బెగ్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీవార్డ్ నెంబర్ తేజావత్ రాజు, ముఖ్య నాయకులు తేజవత్ సీతమని, తేజవత్ శ్రీను కాంగ్రెస్ పార్టీని వీడి నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పెద్ది వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామనరసయ్య సర్పంచ్ మల్లెపు సోమయ్య, పార్టీ నాయకులు ఉపేందర్ రెడ్డి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచార రథాలకు దాస్యం పూజలు



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని కాజీపేట జంక్షన్‌లో ప్రచార రథాలను ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ శనివారం ప్రారంభించారు. అనంత రం కాజీపేట లో రోడ్డుకు ఇరువైపుల ఉన్నటువంటి షా పుల్లో కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక సంక్షేమ పథకాలతో దూసుకుపోతుందన్నారు. గడపగడపకు ప్రతీపథకం చేరువయ్యేలా అభివృద్ధి సంక్షేమ పథకాలు ఉన్నాయ న్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కషి చేస్తూ దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపినటువంటి కెసిఆర్‌ను, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అందరూ ఆదరించాలని అన్నారు. మీలో ఒక కుటుంబ సభ్యుడిగా ఉన్న నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

ప్రభుకృప వినయ్‌భాస్కర్‌పై ఉంటుంది : బిషప్ ఉడుముల బాల



నవతెలంగాణ-హన్మకొండ

ఆ ఏసుప్రభ కప ఎల్లప్పుడు ఉంటుందని బిషప్ ఉడుముల బాల ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్‌ను ఆశీర్వదించారు. బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ శాసన సభ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ పడుతున్న నేపథ్యంలో దాస్యం వినయ్‌భాస్కర్ శనివారం బిషప్ బాల ఆధ్వర్యంలో కాజీపేట ఫాతిమానగర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సర్వమానవ సౌభ్రాతత్వానికి పాటుపడాలని బిషప్ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాల పండుగలను గౌరవించడం, నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఎన్నికల్లో వినయ్ భాస్కర్ విజయం సాధించాలని దీవించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ మాట్లాడుతూ ఏసు క్రీస్తు జీవిత స్ఫూర్తితో అన్ని వర్గాలకు సేవ చేసేందుకు రాజకీయం ఒక మార్గమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తోందన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు



నవతెలంగాణ-శాయంపేట

సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు గులాబీ గూటికి వస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. మండలంలోని తహరాపూర్‌కు చెందిన బీజేపీ నాయకులు రేణుకుంట్ల కుమార్, కో ఆప్షన్ సభ్యులు కొమ్మల సతీష్, బూత్ అధ్యక్షులు కొమ్మల రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముక్కెర నితిన్, ఎస్సీమోర్చా అధ్యక్షులు చిన్న సదయ్య, గ్రామ కార్యదర్శి దొమ్మాటి రాజయ్య తో పాటు 30 మంది బిజెపి నాయకులు శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సమక్షంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అందరూ కలిసికట్టుగా రావాలని, ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కుటుంబ సభ్యులుగా భావిస్తూవారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల, ఎంపిటిసి గొట్టిముక్కల స్వాతి విష్ణు, నాయకులు గుండెకారి శ్రీనివాస్, జిన్నా రాజేందర్, రేణుకుంట్ల సదయ్య, సుమన్, నిమ్మల మహేందర్, కొమ్ముల సదానందం, విజయ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పరకాలలో చల్లాను మూడోసారి గెలిపించుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా అభివద్ధి చేసి.. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి అందించిన సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని పరకాలలో మూడోసారి గెలిపించుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శి లేతాకుల సంజీవరెడ్డి,బొల్లోజు కుమారస్వామి అన్నారు. శనివారం మండలంలోని పెద్దపూర్, అక్కంపేట, అగ్రంపహాడ్, లింగమడుగుపల్లి గ్రామాలలో ధర్మారెడ్డి ఆదేశానుసారం పార్టీ సమావేశాలు నిర్వహించి బూత్ కమిటీలు వేశారు. ఈ సమావేశంలో నాయకులు ఎన్కతాళ్ల రవీందర్, జడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజు, దుంపల బుచ్చిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ బొల్లబోయిన రాధారవి యాదవ్, కాంతాల కేశవరెడ్డి, అంబటి రాజస్వామి, సర్పంచ్‌లు సావురే కమల రాజేశ్వర్, ఎన్కతాళ్ల విజయ అంశాల్ రెడ్డి, మాదాసి అన్నపూర్ణ రాజు, జిల్లెల రాజేశ్వరి రాజు, నాగనబోయిన దేవరాజులు పాల్గొన్నారు.

కార్యకర్తలను ఆర్థికంగా ఆదుకుంటాం : చల్లా



నవతెలంగాణ-ఆత్మకూర్

బీఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తల నాయకుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుని అండగా నిలుస్తామని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు మండలం పెద్దాపు రం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుటుంబ సభ్యులను సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందించి ఓదార్చి అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఎమ్మెల్యే తో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎన్కతాళ్ళ రవీందర్, పెద్దాపురం జడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు, అంబటి రాజస్వామి, ఆత్మకూరు మార్కెట్‌కమిటీ చైర్మన్ బొల్లబోయిన రాధారవి యాదవ్, కాంతాల కేశవరెడ్డి, బొల్లోజు కుమారస్వామి, నమిండ్ల రాజ్‌కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-కాజీపేట

పువ్వులను పూజించే బతుకమ్మ పండుగను కాజీపేట వడ్డేపల్లి ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అసోసియేషన్ మహిళలు స్థానిక కాలనీవాసులు సుమారు 200 మంది సాంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. సంబరాల్లో పాల్గొన్న మహిళలకు వడ్డేపల్లి ట్యాంక్ బండ్‌వాకర్స్ వారు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ బి రాజేశ్వర్ గౌడ్, ట్రెజరర్ కైలాస్చంద్ అగర్వాల్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి

నవతెలంగాణ-శాయంపేట

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతోనే తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలు అభివద్ధి జరుగుతుందని బిజెపి అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మండలంలోని గట్లకానీపర్తి, పెద్దకోడపాక, జోగంపల్లి, కొప్పుల గ్రామాలలో శనివారం కీర్తిరెడ్డి పాదయాత్ర చేశారు. అనంతరం కొప్పులలో పార్టీ మండల అధ్యక్షులు గడ్డం రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే పల్లె ప్రకతి వనం, స్మశాన వాటిక, గ్రామ నర్సరీ, డంపింగ్ యార్డ్ నిర్మాణాలు జరిగాయని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి సంక్షేమ పథకాల అమలు కోసం 9 లక్షల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నాగపురి రాజమౌళి గౌడ్, వెన్నంపల్లి పాపయ్య, నాయకులు రాయరాకుల మొగిలి, రామచంద్రం, రమణారెడ్డి, రవికిరణ్, మోహన్ రెడ్డి, రామకష్ణ, విజయ్, శివ, రాజు, నాగరాజు, స్వరూప, శిరీష పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలో నిరుద్యోగులకు అన్యాయం



నవతెలంగాణ-శాయంపేట

సీఎం కేసీఆర్ విద్యార్థి నిరుద్యోగ యువ తకి పూర్తిగా అన్యాయం చేస్తున్నారని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ ప్రభుత్వాన్ని విమ ర్శించారు. శనివారం మండల కేంద్రంలో జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా నరేష్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసి దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువత కోచింగ్ సెంటర్‌లో డబ్బులు పెట్టి కోచింగ్ తీసుకుంటుంటే ప్రభుత్వం నోటిఫికేషన్లో రద్దు చేయడంతో నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుంటే అధికార పార్టీ ఎమ్మెల్యేలు నిరుద్యోగ యువతకు మద్దతుగా మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. నిరుద్యోగ యువతకు అన్యాయం చేస్తున్న అధికార పార్టీని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రజిని యాదవ్, లక్ష్మణ్, చంటి, అనిల్, సాయి గౌడ్, కిరణ్, ప్రసాద్ పాల్గొన్నారు.

రూ.50వేల కంటే ఎక్కువ తీసుకువెళ్లేందుకు అనుమతి లేదు

- **జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ సిక్తాపట్నాయక్**



నవతెలంగాణ-సుబేదారి

ప్రజలు ఎన్నికలకోడ్ ముగిసే వరకు రూ.50 వేల కంటే ఎక్కువ తీసుకెళ్లేం దుకు అనుమతి లేదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సివిజిల్ యాప్‌కి 44 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ప్రస్తుతంఈయాప్‌ను ఆధునీకరించడంతోపాటు ఫ్లయింగ్‌స్క్వాడ్స్‌తో అనుసంధానం చేశారని అన్నారు. అక్రమాలకు సంబంధించిన ఫొటోలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తే 100 నిమిషాల వ్యవధిలోనే దర్యాప్తు చేసి ఫిర్యాదుదారుడికి తెలియచేయడం జరుగు తుందని తెలిపారు. ఈ సమాచారం జిల్లా ఎన్నికల అధికారితోపాటు నియోజకవర్గ పరిధిలోని ఫ్లయింగ్‌స్క్వాడ్‌కు సత్వరమే చేరుతుందని తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో పార్టీల అభ్యర్థులు, నాయకుల అక్రమాలు, కోడ్ ఉల్లంఘనలపై సామాన్య పౌరులు సైతం నేరుగా ఫిర్యాదు చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సీ-విజిల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని, అన్నారు. కలె క్టరేట్‌లో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌కు ఇప్పటివరకు 3 ఫిర్యాదులు అం దాయని తెలిపారు. ఈ యాప్‌లో ఎన్నికల సమయంలో చుట్టుపక్కల జరుగుతున్న కోడ్ ఉల్లంఘనలు పొందుపరుచ వచ్చునని, ఈ యాప్ ద్వారా ఫిర్యాదు అందిన 10 నిమిషాల వ్యవధిలోనే ఎన్నికల విధులు నిర్వహించే ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకొని 100 ని మిషాల వ్యవధిలో చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదుల స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 209 ఫిర్యాదులు నమోదు కావడం జరిగిందని తెలిపారు.

ఎన్నికల ప్రవర్తన నియమా వళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 24 గంటలపాటు గట్టి నిఘా ఉంచామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే అట్టి మొత్తం సీజ్‌చేసి, జిల్లా ట్రెజరీ అధికారుల వద్ద జమచేస్తారని, ఇప్పటి వరకు రూ.35,67,501లు సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. 23,62,901 రూపాయలను రిలీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ ప్రతి రోజు డి ఆర్ డి ఏ కార్యాలయం లో సాయంత్రం ఐదు గంటలకు ఈ కమిటీ సమావేశం ఉంటుంది అని అన్నారు. సీజ్ అయిన నగదు విషయమై అప్పీలు, ఆధారాలు పొంది దరఖాస్తు చేసుకోవడానికి జిల్లా గ్రీవెన్స్ కమిటీ (డిఆర్డిఓ,డిసిఓ, డిటిఓ)కి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకు సంబందించిన నోడల్ అధికారి నాగేశ్వరావు(డిసివో)సంప్రదించాలని 9951450116 కలెక్టర్ పేర్కొన్నారు.

సమర్థులైన అధ్యాపకుల చేతనే నాణ్యమైన విద్య

- **తిరుచ్చి ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్‌వీఎస్.శర్మ**

నవతెలంగాణ-హసన్‌పర్తి

సమర్థులైన అధ్యాపకులచేతనే విద్యార్థులను నాణ్యమైన విద్య అందుతుం దని తిరుచ్చి ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్‌వీఎస్.శర్మ అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎఫ్‌డీపీ వాలెడిక్టరి పంక్షన్ శనివారం ఘనంగా జరిగింది. పీఎంఎంఎంఎన్ఎంటీటీ పథకం కింద విద్యా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన మల్టీడిసిప్లినరీ పాస్టరింగ్ లెర్నింగ్‌ను ప్రమోటింగ్ లెర్నర్‌సెంటర్డ్ టీచింగ్ యూజింగ్ ఐసీఈ క్లాస్‌రూమ్ డిస్కషన్స్ అనే అంశంపై ఫ్యాకల్టీ డెవల ప్‌మెం ట్ ప్రోగ్రాం ఎఫ్‌డీ పీ డిపార్టుమెం ట్ ఆఫ్ మ్యాథమెటిక్స్, హ్యూ మనిటీస్ శనివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యం కలిగిన సమర్థులైన అధ్యాపకుల ద్వారా వ్యక్తిగత విభాగాల్లోని సామర్థ్యాలు, లక్షణాలు, పరిమితులను నేర్చుకుంటారని వివరించారు. ఇది సమగ్ర అభివృద్ధి కోసం మల్టీ డిసిప్లినరీ లెర్నింగ్‌కు కూడా దారి తీస్తుం ది ఇది కొత్త ఆలోచనలను అర్థం చేసుకోవడానికి స హాయపడుతుందన్నారు. విద్యార్థి సంఘానికి ప్రయో జనాలు ప్రభావవంతమైన కమ్యూనికేషన్,వ్యావహారి కసత్తా వాదం, వశ్యత, పార్శ్వ ఆలోచన, సమస్య పరి ష్కార సామర్థ్యాలు, సృజనాత్మకత, సులభంగా స్వీకరించగల వేదిక, తగిన నిర్వాహక మార్గాలు. నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడమేనన్నారు. గౌరవ అతిథి, నిట్ వరంగల్ ఈసిఈ విభాగపు ప్రొఫెసర్, హెడ్ సిటిఎల్, ప్రొఫెసర్ టి.కిషోర్ కుమార్ మాట్లాడుతూ యాఫ్‌డిపి అర్థవంతమైన తరగతి గదిచర్చలను సులభతరం చేయడానికి, వివిధ అంశాలకు అనుగుణంగా కలుపుకొని పోవడానికి అవసరమైన సాధనాలు, సాంకేతికతలతో పాల్గొనేవారిని సన్నద్ధం చేయడానికి రూపొందించబడిందన్నారు. ప్రస్తుత ఇంజనీరింగ్ విద్యలో డిజైన్ బెస్ట్ ఫిట్ పాఠ్యాంశాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు.

ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం.కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రొఫెసర్ పి.రమేష్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.శివశంకర్, కోఆర్డినేటర్లు డాక్టర్ జి.మంజులతాదేవి, డాక్టర్ గ్రేస్ శాంతి, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారి, ఇంగ్లీష్ ఫ్యాకల్టీ డాక్టర్ డి.విద్యానాథ్, డాక్టర్ అస్మతున్నీసాబేగం, యం.లక్మాకుమారి, టి.వీణారాజ్, అధ్యాపకులు, సిపంట్స్ పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం : వరంగల్ సీపీ



నవతెలంగాణ-కాజీపేట

రక్తదానం చేయడం ప్రాణ దానం చేయడంతో సమానమని వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్ ఆధ్వర్యంలో కాజీపేట సబ్ డివిజన్ పోలీసులు శనివారం తారాగార్డెన్ నందు రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపి అంబర్‌కిషోర్‌ఝా హాజరై ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా అమరులను స్మరిస్తూ శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. రక్తదానం చేయడం ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం చేయడంతో సమానమన్నారు.ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాజీపేట ఇన్స్పెక్టర్ సార్ల రాజు సార్, సిహెచ్ లలిత, కాజీపేట సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అయోడిన్ లోపాన్ని అధిగమించాలి

- **హనుమకొండ డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు**



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రపంచ అయోడిన్ లోప వ్యాధుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని పోచమ్మ కుంట పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరావు హాజరై మాట్లాడుతూ అయోడిన్‌లోపం వల్ల ముఖ్యంగా పిల్లలలో బుద్ధిమాంద్యము, చెవుడు, మరుగుజ్జుతనం, గర్భిణీ స్త్రీలలో అయోడిన్ లోపిస్తే గర్భస్రావం జరుగుతుందని, తక్కువ బరువు ఉన్న పిల్లలు పుట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ యాకూబ్ పాషా, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ హిమబిందు, పోచమ్మకుంట యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ దీప్తి, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, డిప్యూటీ డెమో ప్రసాద్, స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రసన్న కుమార్, ఎన్‌సిడి కో-ఆర్డినేటర్ భగవాన్ రెడ్డి, సి హెచ్ఓ విద్యాసాగర్, సూపర్వైజర్ రామచందర్, నరేష్, చక్రి, పోచమ్మ కుంట పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంపద కిందికి... చల్లా సంపద పైపైకి



నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రకతి ప్రసాదించిన మీ గుట్టలన్నీ మాయమవుతూ ఎమ్మెల్యే చల్లా ధర్మా రెడ్డి అక్రమ సంపాదన గుట్టల్లాగా పెరుగుతుంటే పేద ప్రజల సంపద పూర్తిగా తగ్గుతుందని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు బిజెపిరాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీప్రసాద్ అన్నారు. శనివారం ఆత్మకూరు మండలం కొత్తగట్టు, మలకపేట గ్రామాల్లో ఇంటింటి ప్రచారానికి డాక్టర్ కాళీప్రసాద్ వస్తున్నారన్న సమాచా రం తెలుసుకున్న మహిళలు భారీ ఎత్తున వచ్చి మీ రాకతోనైనా మా బ్రతుకు లు మారాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తన బంధువులు చేస్తున్న అవినీతి అక్రమాలను డాక్టర్ కాళీ ప్రసాద్ కు గ్రామస్తులు వివరించారు. ఎమ్మెల్యే పతనం మొదలైందని వారు కబ్జాలు చేసిన ప్రభుత్వ భూములన్నీ తీసుకొని నిరుపేదలందరికీ అందజేస్తామని డాక్టర్ కాళీ ప్రసాద్ భరోసానిచ్చారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి గ్రామాలను దోచుకోవడం తప్ప అభివృద్ధి చేయడం చేతకాదని విమర్శించారు. ఇప్పటికే ప్రకతి ప్రసాదించిన గుట్టల్లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ ఆంజనేయస్వామి, కోనేరులు అతి పురాతనమైన దేవాలయం ఉన్నా కూడా వదలకుండా బోర్‌బ్లాస్టింగ్లతో పేల్చి వేయడం వల్ల గహాలు బీటలు పాడుతున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో చల్లా ధర్మారెడ్డి కి ఓటమితో బుద్ధిచెప్పాలని ఆయనపిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో ఇర్సడ్ల సదానందం, ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి, ఎదులాపురం శ్రవణ్, మల్కాపేట రవి, డోలి చిన్న, బయ్య పైడి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు రూ.5వేల కోట్లు కేటాయించాలి

- **ఘనంగా టీఎంకేఎంకేఎస్ ఆవిర్భావ దినోత్సవం**



నవతెలంగాణ-హన్మకొండ

మత్స్యకారుల కోసం ప్రభుత్వాలు 5వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, రాజకీయ పార్టీలు మత్స్యకారులకు జనాభా ప్రాతిపదికన చట్ట సభలలో సీట్లు కేటాయించాలని, మేనిఫెస్టోలో మత్స్యకారుల అంశాలను చేర్చాలని టీఎంకెఎంకెఎస్ జిల్లా అధ్యక్షులు నిమ్మల రాజేందర్ డిమాండ్ చేశారు. టి ఎం కే ఎమ్ కె ఎస్ 22వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హనుమకొండ నగరంలోని కుమార్‌పల్లి చేపల మార్కెట్, ఓల్డ్ బస్సుడిపో, ఫాతిమా, బాపూజీ నగర్, పెగడపల్లి డబ్బాల చేపల మార్కెట్ లలో జెండావిష్కరణలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం (టీఎంకేఎంకేఎస్) ఆవిర్భవించి అక్టోబర్ 21 నాటికి 22ఏళ్లు పూర్తికావస్తున్న సందర్భంగా మత్స్య కార్మిక సోదరి, సోదరులందరికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. 2001 అక్టోబర్ 21 హైద్రాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉ మ్మడి రాష్ట్రంలో 16 జిల్లా ల నుండి 650 మంది ప్రతినిధుల సమక్షంలో సంఘం ఆవిర్భవించిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక ఉద్యమాలు చేసి అనేక విజయాలు సాధించి మరెన్నో ఇంకా సా ధించుకోవాలని పిలుపు నిచ్చారు. మత్స్యకా రుల జీవిత భద్రత,ఇన్సూరెన్స్,ఎక్స్‌గ్రేషియ పెంపుద ల కోసం జలవనరులపై పూర్తి హక్కులు మత్స్యకా రులకే ఉండే విధంగా చట్టాలు చేయించడం,ఉచిత చేప పిల్లల పంపిణీ, చెరువులు, కుంటలు కబ్జాలు, కాలుష్యాలకు గురికాకుండా, మత్స్యమహిళలకు సొసైటీలు, ఋణాలు, మత్స్యకారులకు మోటార్ సైకిళ్ళు, నాలుగు చక్రాలవాహనాలు ఇవ్వాలని, మత్స్య సంప దకు గిట్టుబాటు ధర,మార్కెట్ వసతి పోరాడి సాధిం చే దాంట్లో, విజయం సాధించడంలో సంఘం కీలక మైన పాత్ర పోషించిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నీల మల్లయ్య, కోమల, స్వమ్మక్క, రమేష్ బాబు, భాను చందర్, రాజ్‌కుమార్, సక్కుబాయి, పవన్, అనిత, పోలు పద్మ, శ్రీలత, వనమ్మ, రజిత, మమత పాల్గొన్నారు.

వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ టికెట్ జంగా రాఘవరెడ్డికే ఇవ్వాలి



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ జంగా రాఘవరెడ్డికే ఇవ్వాలని సిటీ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్ విజయ శ్రీ సయ్యద్ రజాలి డిమాండ్ చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో సిటీ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, 62, 63వ డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో హనుమకొండ హంటర్ రోడ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కష్టకాలంలో అండగా ఉంటూ ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడిన వ్యక్తి జంగా రాఘవరెడ్డి అని అదేవిధంగా గతంలో అధిష్టానం ఆదేశాల అనుసారంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కడ బాధ్యతలు ఇచ్చిన సక్రమంగా నిర్వహించి యావత్ జిల్లా కాంగ్రెస్ పార్టీని కాపాడిన వ్యక్తి జంగా రాఘవరెడ్డి అని అన్నారు. వారు గతంలో 2016లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాలుగు కార్పొరేటర్ లను గెలిపించిన ఘనత ఉన్నది అదే విధంగా ప్రస్తుతం 2021 లో జరిగినటువంటి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఎన్నికలలో కూడా ఇద్దరు కార్పొరేటర్లను గెలిపించిన ఘనత రాఘవ రెడ్డిది అని అన్నారు. జంగాకు టికెట్ ఇవ్వని యెడల మేమందరం కూడా మూకుమ్మడి రాజీనామాలకు వెనుకాడబోమన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు గెలుపే లక్ష్యంగా కష్టపడాలి : ఎస్ఐ కిరణ్

నవతెలంగాణ-సుబేదారి

ప్రతి క్రీడాకారుడు ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సుబేదారి ఎస్ఐ ఎన్ .రవి కిరణ్, అభిజ్ఞా చైర్మన్ కోలా ప్రతాప్ గౌడ్, వడుప్సా జిల్లా అధ్యక్షులు సతీష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి అన్నారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో జరుగుతున్న డివైఎఫ్ఐ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జీవితంలో గెలుపు, ఓటమి సహజమని సాధించాలని తపనతో పని చేస్తేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామని, ఓటమి జీవితానికి తొలిమెట్టని, ఓడిపోతే అసహనానికి గురికా వద్దని ఆందోళన పడాల్సిన అవసరం లేదని, సాధించాలనే తపనతో పని చేయాలని, క్రీడలతో క్రమశిక్షణ పెరుగుతుందని, పట్టుదల అలవరిస్తుందని, కొత్త ఆవిష్కరణలు కొత్త రికార్డులను, రూపొందించబడతాయని అన్నారు, నేటి సమాజంలో యువతలో క్రీడా స్ఫూర్తి లేకుండా పోతుందని, ప్రతి యువకులు క్రీడ స్ఫూర్తిని అలవర్చుకుంటేనే సమాజం ముందుకెళుతుందని, నవ సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం డివైఎఫ్ఐ క్రికెట్ టోర్నమెంట్లో విజేత లైన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, కార్యదర్శి డి.తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్ సహాయ కార్యదర్శి మంద సురేష్, వల్లెపు లక్ష్మణ్, ఓర్సు చిరంజీవి, జిల్లా నాయకులు శివరాత్రి కరుణాకర్, సముద్రాల అనిల్, వంగల ప్రణయ్, మెట్టు సమ్మయ్య, సముద్రాల రాజు, ఏనగంటి రామకష్ణ, కోల శ్రీనివాసులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు



నవతెలంగాణ-శాయంపేట

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శశిజాదేవి అన్నారు. మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని శనివారం ఆమె సందర్శించి తనిఖీ చేశారు. లైబ్రరీయన్ సుధాకర్ పై పత్తిపాక గ్రామానికి చెందిన దళిత సంఘం నాయ కులు నాగుల పవన్ కళ్యాణ్, మగ్గం సుమన్‌లు లైబ్రేరియన్ సమయ పాలన పాటించడం లేదని చేసిన ఆరోపణపై ఆమె సందర్శించి విచారణ చేపట్టారు. స్థానిక ప్రజలు, ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ సుమన్, రీడర్స్ రాము,రాజులను అడిగి తెలుసుకున్నారు. లైబ్రేరియన్ విధులకు హాజరవుతు న్నట్లు విచారణలో తేలడంతో ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తానని శశిజాదేవి తెలిపారు.

సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టొద్దు

• అదనపు కలెక్టర్ సుహాసిని

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సోషల్ మీడియాలో ఎన్నికలకు సంబంధించిన నియమాలను ఉల్లఘిస్తూ ప్రచారం చేసిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని సహాయ ఎన్నికల అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ సుహాసిని హెచ్చరించారు. శనివారం జిల్లా ఎన్నికల కార్యాలయంలో ఆమె వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ 1950 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఏదైనా ఫిర్యాదు చేయొచ్చని చెప్పారు. ఎన్నికల సంఘం సూచనల ప్రకారం జనగామ రిటర్నింగ్ అధికారి-7416784671, స్టేషన్‌ఘన్‌పూర్ రిటర్నింగ్ అధికారి 08711298066, పాలకుర్తి రిటర్నింగ్ అధికారి 08716293571 నంబర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సోషల్ మీడియాలో ఏ ఇతర అభ్యంతరకమైన పోస్టులు పెట్టినా, ఆ పోస్టులకు మద్దతునిస్తూ కామెంట్ చేసిన వారిపై, గ్రూప్ అడ్మిన్‌పై ఎన్నికల నియమావళి ప్రచారం చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

ఆలింపూర్‌లో ఘనంగా మహా అన్నదానం

నవతెలంగాణ-బచ్చన్నపేట



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలోభాగంగా మండలంలోని ఆలింపూర్, నారాయణపురం గ్రామాలలో గుజ్జుల కనక రెడ్డి, తిరుపతి రెడ్డి దుర్గా మాత ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా నియోజక వర్గ కో-ఆర్డినేటర్ జంగిటి నరేష్ దంపతులు మాట్లాడుతూ నారాయణపూర్ గ్రామంలో ప్రజలందరూ సుఖ సతోషాలు, ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు చల్లగా ఉండాలని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచన్నపేట కార్తిక్ స్వామి, స్వాములు మహేందర్, కృష్ణ, కరుణాకర్ రెడ్డి, హరినాథ్ రెడ్డీ, ఆలయ కమిటీ అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి కిషోర్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, రణధీర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి,సందీప్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, యోగేశ్వర్ రెడ్డి, నరేష్ రెడ్డి, కార్తీక్ ముదిరాజ్, పిట్టల శ్రీకాంత్, రాజ శేఖర్ రెడ్డి, రాకేష్ రెడ్డి, శ్రావణ్, సాయి పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని గూడూరు శివారు జానకిపురం గ్రామానికి చెందిన 20 మంది, సిరిసన్నగూడెం గ్రామ శివారు కంబాలకుంట తండాకు చెందిన 100 మంది, వావిలాల గ్రామానికి చెందిన 40 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శనివారం ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. ప్రతీ కుటుంబానికి 6 గ్యారంటీలను అందే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, నాయకులు కోలా వేణు, బెల్లి దేవేందర్, గుగ్గిళ్ళ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ వైపు యువత చూపు : కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణలోని అన్ని వయసుల యువతీ, యువకులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. పట్టణంలోని వివిధ వార్డుల 200 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. వారందరికీ ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంవత్సరంలోనే రెండు లక్షలు ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. యువ వికాసం పేరుతో విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డులు అందివ్వడం జరుగుతుందని, తెలంగాణలోని అన్ని మండలాల్లో విద్యార్థుల కోసం ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తామని మాయమాటలతో యువతీ, యువకులను మోసం చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, మోటే సాగర్, దేవరాజు శ్రవణ్, లక్ష్మణ్, సోహెల్ చరణ్, సాయి చరణ్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.



ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-లింగాలఘనపురం

నెల్లుట్ల గ్రామంలో దిగ్విజయంగా 3 మూడవ రోజు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పథకాలను గడప గడప ప్రచారం శనివారం చేపట్టారు. ముఖ్యంగా మహిళలకు, రైతులకు, వృద్ధాప్య పింఛన్లకు సంబంధించిన పథకాల గురించి వివరించారు. స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్,క్లస్టర్ ఇంచార్జ్ దామెర నాగరాజు, లింగాలఘణపురం ఎస్సి సెల్ మండలాధ్యక్షులు నర్సింగ రమేష్, సీనియర్ నాయకులు రామలింగం, మారబోయిన ఉప్పలయ్య, కడకంచి గట్టయ్య,నల్ల అబ్బసాయిలు, సమ్మెట శ్రీనివాస్, తుపాకుల వెంకటేష్, శివరాత్రి ఎల్లయ్య,మారబోయిన సత్తయ్య గ్రామఉపాధ్యక్షులు బొజ్జం లక్ష్మణ్,మాచర్ల మహేందర్, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ కిరణ్, దామెర నవీన్, నల్ల కృష్ణ, మామిడాల కరుణాకర్, మాటూరి రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలు అంగట్లో పశువులు కాదు : కీసర దిలీప్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం

కాంగ్రెస్ కార్యకర్తలు అంగట్లో పశువులు కాదని, డబ్బులకు, ప్రలోభాలకు లొంగరని రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి అన్నారు. మండలంలోని వడిచర్ల గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వలస పక్షి జెడ్పీటిసి గుడి వంశీధర్ రెడ్డి డబ్బులు ఆశ చూపి పార్టీ కార్యకర్తలను కొనుగోలు చేయాలని నీచ రాజకీయాలను మానుకోవాలని హితువు పలికారు.కాంగ్రెస్ కార్యకర్తలు డబ్బుకు అమ్ముడుపోయేవారు అప్పుడే పోయారని ఇలాంటి చీప్ ట్రిక్స్ ప్రయోగిస్తే కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. మండలంలోని వడిచెర్ల గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ లోకుట్ల ప్రవీణ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, నాగారం సర్పంచ్ బోట్ల భాస్కర్, మండల అధికార ప్రతినిధి భీమరాజు, మండల నాయకులు మందపురం ఉపేందర్, బర్ల కుమార్, బూడిద సదానందం, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంపత్, గ్రామ శాఖ అధ్యక్షులు జోగు పరశురాములు, ఉప సర్పంచ్ చిటుకుల వెంకటేశ్వర్లు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పసునూరి ఉపేందర్, మాజీ ఎంపిటిసి జోగు సోమనరసయ్య, మాజీ ఉపసర్పంచ్ గండి అంజయ్య, సీనియర్ నాయకులు కోతి రాములు, ఎరుకల రాములు, కానుగంటి కిష్టయ్య, బేతి విఠోబా, సల్ల సత్యం, గుండా అబ్బయ్య, గండి సోమయ్య, యాకూబ్, యువజన నాయకులు దూసర్ శంకర్ గౌడ్,కానుగంటి సందీప్, గండి కార్తీక్, కొలుపుల నరేష్, గుండ పాండు, పసునూరి అనంత,యాదగిరి, కిష్టయ్య, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేస్తా

• గ్రామాల్లో 'పల్లా' విస్తృత ప్రచారం

నవతెలంగాణ-జనగామ

ఆశీర్వదించి తమను గెలిపిస్తే జనగామ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి శనివారం జనగామ మండలంలోని ఎర్ర గొల్లపహాడ్, పెద్దతండా, అడవి కేశవాపూర్, వెంకిర్యాల తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ప్రచారం కోసం గ్రామాలకు వచ్చిన పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఆయా గ్రామాల ప్రజలు బతుకమ్మ,బోనాలు, డోలు, వాయిద్యాలతో స్వాగతం పలికారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇంటింటా తిరుగుతూ, ప్రజలను పలకరిస్తూ, ముఖ్యమంత్రి కేసీఆర్ హయాములో చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిపారన్నారు. త్వరలో నిర్వహించనున్న ఎన్నికల్లో తమను అధిక మెజార్టీతో గెలిపించాలని



కోరారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్ రెడ్డి, ఎంపీపీ మేకల కలింగరాజు, బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

ఎర్రబెల్లి గెలుపుకు డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ అసోసియేషన్ మద్దతు



• 200 కార్లతో భారీ ర్యాలీ

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును అధిక మెజారిటీతో గెలిపించేందుకు డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు మద్దతు ప్రకటించారు. మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో 200 కార్లతో శనివారం అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అసోసియేషన్ నాయకులు మంత్రి ఎర్రబెల్లిని గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ అసోసియేషన్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మద్దతు ప్రకటించిన డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ అసోసియేషన్ నిర్వాహకులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్ పూస్కూరి శ్రీనివాస్ రావు, జిల్లా కో.ఆప్షన్ సభ్యులు ఎం.డి మదార్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంత రావు, కేయూ జేఏసీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మేడారపు



సుధాకర్,నాయకులు గిలకత్తుల సోమశేఖర్ గౌడ్, గజ్జి సంతోష్, జలగం అశోక్, మదన్, జలగం నాగరాజు, జోగు కృష్ణ, వంగాల అశోక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు...

మండలంలోని ఈరవెన్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శనివారం ఆ పార్టీకి రాజీనామా చేసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బొట్టు రఘుపతి, ప్రభాకర్, రాజు, జానీ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి టికెట్ గిరిజనులకే కేటాయించాలి

• గిరిజనుల డిక్లరేషన్‌ను రాజకీయ పార్టీలు అమలు చేయాలి
• తండాల పంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలి
• గిరిజన శక్తి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజారాం నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి

గిరిజనులు ఎక్కువగా ఉన్న పాలకుర్తి నియోజకవర్గంలో రాజకీయ పార్టీలు గిరిజనులకే పాలకుర్తి టికెట్ ఇవ్వాలని గిరిజన శక్తి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ భూక్య రాజా రామ్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో గౌడ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన గిరిజన శక్తి సమావేశంలో గిరిజన శక్తి జిల్లా అధ్యక్షుడు గుగులోతు ప్రేమ్ సింగ్ నాయక్, గిరిజన శక్తి జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా తిరుపతి నాయక్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు గిరిజనులను ఓట్ల కోసం మాత్రమే వాడుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణలో గిరిజన తండాలు అభివృద్ధి చెందలేదని, జనాభా ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా చేసింది తప్ప రెవిన్యూ గ్రామాలుగా గుర్తించలేదని తెలిపారు.నవంబర్ 30నజరిగే ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు గిరిజనులకు సంబంధించిన 34 డిక్లరేషన్‌లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట



యోధులు చాకలి అయిలమ్మ టాను నాయక్ పోరాట స్ఫూర్తితో గిరిజనులు హక్కులను సాధించుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రతితండాల్లో ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, గిరిజన బందును ప్రకటించి ఒక్కో కుటుంబానికి 10 లక్షలు ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు. 34 డిక్లరేషన్ల పై రాజకీయ పార్టీలు స్పందించకుంటే గిరిజనులను ఐక్యం చేసి ఉద్యమిస్తామని, రాబోవు ఎన్నికల్లో గిరిజనుల సత్తా చూపిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి జిల్లా సహాయ కార్యదర్శి లావుడియా జవహర్లాల్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్, యూత్ నాయకులు గుగులోతు నవీన్ నాయక్, మండలాధ్యక్షుడు బానోతు సుమన్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు గుగులోతు యాకేష్ నాయక్ పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్లను అమలు వెంటనే చేయాలి

• ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండి షబానా

నవతెలంగాణ-జఫర్‌గడ్

మహిళా బిల్లు రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని బతుకమ్మ ఆడదాం... పాడుదాం... అని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండి షబానా పేర్కొన్నారు. మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో శుక్రవారం రాత్రి ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తీరొక్క రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించారు. ఈ సందర్భంగా షబానా మాట్లాడుతూ బతుకమ్మ గొప్పతనాన్ని వివరించారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడంతోపాటు మహిళలకు తగిన గౌరవం కల్పించాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు అవసరమన్నారు. ప్రజల గుండెల్లో ప్రశ్నించే గొంతుకగా నిలబడ్డ ఐద్వా సంఘం తర



పున జనగామ జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన రోజా, చొప్పరి వెంకటమ్మ, నక్క అనూష, గుర్రపు శతి, రాపర్తి రజిత, రాపర్తి నీలమ్మ, రాపర్తి లక్ష్మి, ఉప్పునూతల ఎల్లమ్మ, ఉప్పునూతల పుశమ్మ, రాపర్తి ఎల్లమ్మ, వడ్లకొండ సంపూర్ణ, బక్క పిచ్చమ్మ, అవధూత రజిత, నక్క శారద, రజిని, తదితరులు పాల్గొన్నారు.

నేడే తెలంగాణ సద్దుల బతుకమ్మ పండగ

• నేడే తెలంగాణ సద్దుల బతుకమ్మ పండుగ
• పెద్ద బతుకమ్మ పేర్చుడెట్ల
• అంతరించిపోతున్న గునుగు, తంగేడు పూలు
• ప్రత్యామ్నాయంగా బంతి, టేకు పూలు



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పూలను పూజించే బతుక్మ పండుగ ఎంగిలి బతుకమ్మతో ప్రారంభమై, ఆదివారం నాటి సద్దుల బతుకమ్మ పెద్దబతుకమ్మతో ముగింపవుతుంది. కానీ గతంలో ఇండ్ల ప్రక్కనే గుమ్మడి, గన్నేరు,కట్ల,రుద్రాక్ష, చక్రమల్లె కాడమల్లె, మందార, తంగేడు, చామంతి వంటి పూలు అందుబాటులో దొరికేవి. సద్దుల బతుకమ్మ పండుగకు ఒకరికొకరు పోటీపడి పెద్ద బతుకమ్మను పేర్చేది. రైతులు మెట్ట భూములలో గతంలో వేసిన కంది, పెసరు, జొన్న, ఆముదము, వేరుశనగ వంటి పంటలు వేయడం వల్ల చేలల్లో గునుగు విరగబోసేది. నేడు మెట్ట పంటలలో కలుపు నివారణ కొరకు రైతులు క్రిమిసంహారక మందులు వాడడం వల్ల పూల జాతి మొక్క కనుమరుగై పోయింది. రైతులు బీడు భూములను పశువుల పచ్చి మేత మేపుటకు, కంచ కొరకు వదిలేది. అట్టి బీడు భూముల్లో కట్ల, చామంతి, గడ్డి పూల వంటి పువ్వులు విరివిగా దొరికేది. నేడు బీడు భూములన్నీ కూడా రియల్ ఎస్టేట్, ఫామ్ హౌసల వంటి నిర్మాణాలతో బీడు భూములు జంగల్లు కనుమరుగై పోతున్నాయి. పట్టణాలలో 200 రూపాయలకే తంగేడు పువ్వులు బతుకమ్మకు సరిపడా దొరికేది. నేడు వెయ్యి రూపాయలు పెట్టిన మంచి గుత్తులు కలిగిన ఆకర్షణీయమైనా తంగేడు పూలు దొరకడం కరువైపోతుంది. నేడు ప్రత్యామ్నాయంగా బంతిపూలు,టేకుపూలు అందుబాటులో ఉన్న పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల గ్రామీణ ప్రాంతంలో నీడనిచ్చే తంగేడు, దానిమ్మ పూలను పెంచడం కొసమెరుపుగా అని చెప్పుకోవచ్చు. మన రాష్ట్ర ప్రభుత్వం తంగేడు పువ్వును అధికారిక రాష్ట్ర పుష్పంగా గుర్తించినను అట్టి పూల చెట్లను రాష్ట్రమంతా విరివిగా పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని సామాజికవేత్తలు, మహిళా సంఘాలు ఆకాంక్షను వెలుబుచ్చుతున్నారు.

సింగపురం ఇందిరను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలి : శిరీష్ రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంఛార్జీ సింగపురం ఇందిరకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలిపి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.శనివారం ఆపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కష్టపడిన మాజీ జిల్లా అధ్యక్షుడు జంగా రాఘ వరెడ్డికి పశ్చిమ వరంగల్ జిల్లా నుంచి టికెట్ ఇవ్వాలని కోరడం జరిగిందని, టికెట్ ఇవ్వకపోతే ఏ నాయకులు రాజీనామా చేస్తామని అనలేదన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తే, భవిష్యత్తులో పార్టీ ఉన్నత స్థాయికి ఎదుగుతుందని ఆకాంక్షించారు.ఈ ఎన్నికల్లో నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె రమేష్, ఖిలాషా పూర్ ఎంపిటిసి అల్లిబిల్లి క్రిష్ణ, మండలాధ్యక్షులు గడ్డమీది సురేష్, కొల్లూరు శివకుమార్, ఐలయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన మోడీ బీసీ బంధు నమోదు

నవతెలంగాణ-నర్మెట్ట



బీజేపీ మండలాధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 18 కులాల వారి చేతివృత్తులను అభివృద్ధి చేయడం కోసం తీసుకొచ్చిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన మోడీ బీసీ బంధును నర్మెట్ట బీజేపీ కార్యాలయంలో నమోదును శనివారం ప్రారంభించారు. అనంతరంమాట్లాడుతూ అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్ని కులాల పేదవారు అభివృద్ధి కావాలని సంకల్పంతో విశ్వకర్మ యోజన తీసుకొచ్చారన్నారు. కేంద్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని, తెలంగాణలో భారతీయ జనతా పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్, బీజేవైఎం మండలాధ్యక్షులు పూలు రాజు, బీజేపీ మండల ఉపాధ్యక్షులు కొన్నే రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కుమ్మర్ల ఉపాధ్యక్షులుగా ఉపేందర్

నవతెలంగాణ-నర్మెట్ట



జనగామ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సంఘ వ్యవస్థపాక అధ్యక్షులు ఆకారపు మోహన్ కుమ్మర ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో నర్మెట్ట మండలం హన్మంతాపూర్ గ్రామానికి చెందిన రాయరావు ఉపేందర్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ కుమ్మరులను ఏకతాటిపైకి తీసుకొచ్చి హక్కుల సాధనకై నా వంతు కృషి చేస్తానని, నాపైన నమ్మకం ఉంచి ఎన్నుకున్న రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన నిరుపేద హమాలీ మహబూబ్, ఫరిద్ ఆర్థిక పరిస్థితి బాగలేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యం, నెల సరిపడా నిత్యావసర సరుకులను సముద్రాల సాహిత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో అమ్మచారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు అందజేశారు, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, ట్రస్ట్ ప్రతినిధులు బండి కిరణ్, పెండ్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



యూత్ కాంగ్రెస్ ఆలేరు గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని ఆలేరు గ్రామ యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక చేసినట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోగుల అశోక్ యాదవ్ తెలిపారు. మండల కేంద్రంలోని ఆలేరు గ్రామ పార్టీ నాయకులతో కలిసి శనివారం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా బీసు యాకన్న, ఉపాధ్యక్షుడిగా గన్న హరీష్, ప్రధాన కార్యదర్శిగా పోతరాజు నరేషులను ఎన్నిక చేసినట్లు తెలిపారు. నూతన కమిటీ సభ్యులు కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాలేరు నరేష్, సీనియర్ నాయకులు ఒరేయ్ శ్రీనివాస్, పటేరు శ్రీ పాల్, సురేష్, బిక్షపతి, ఉప్పలయ్య, రవి, భిక్షం, లక్ష్మీనారాయణ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

మిరప రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

రాష్ట్ర రైతు సంఘం జిల్లా నిర్మాణ బాధ్యులు సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-కురవి

మిరప పంటకు గుబ్బ తెగులు సోకి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర రైతు సంఘం నిర్మాణ బాధ్యతలు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.శనివారం మండలంలో గుబ్బ తెగులు సోకిన పంట క్షేత్రాలను రైతు సంఘం బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిరప పంటను ఎన్నో ఆశలతో సాగు చేస్తున్న క్రమంలో గుబ్బ తెగులు సోకి పూత, కాత లేకుండా నిట్ట నిలువునా ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనతో రకరకాల మందులను పిచకారి చేసినా లాభం లేక తీవ్ర ఆందోళనకు గురవుతున్నా ఉద్యానవన శాఖ అధికారులు కళ్ళుండి చూడలేని కబోదిలా వ్యవహరించడం రైతాంగంపట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని విమర్శించారు. వ్యవసాయశాఖ జిల్లా ఉన్నతాధికారులు వెంటనే ఉద్యానవన అధికారులపై చర్యలను తీసుకోవాలని, పంట నష్టపరిహారాన్ని పరిశీలించి ఇప్పటికైనా రైతాంగానికి నష్టపరిహారం చెల్లించే విధంగా సిఫారసులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నెల్లూరు నాగేశ్వరరావు, నాయకులు పోగుల శ్రీనివాస్ గౌడ్ ,కరణం రాజన్న, కురియాల వీరన్న, కృష్ణ, శివ, అశోక్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా నాయకులకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-నెల్లికుదురు



కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికైన గుగులోతు బాలాజీ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదేళ్ల యాదవ రెడ్డి నూతనంగా పదవులు చేపట్టిన సందర్భంగా శాలువతో ఘనంగా సత్కరించి నట్లు యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు గడ్డమీది వేణు తెలిపారు. శనివారం వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడం కోసం కష్టపడి పని చేసి పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తున్న జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండల నాయకులు తుళ్ళ రామ్మూర్తి, జీలకర వినోద్, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, బడుగు, బలహీన వర్గాలకు చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని ఆశించి గుర్తురు గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ మెరుగు ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి దయాకర్ రావు సమక్షంలో శనివారం చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో కక్కెర్ల శ్రీకాంత్, ఎస్కే ఫరూక్ అలీ, కూరపాటి ఉమేష్, బుర్ర సాగర్, వినోద్, కమలాకర్, మహేష్, మల్లేష్, తదితరులు చేరారు. వీరికి మంత్రి దయాకర్ రావు కండువాలు కప్పి ఆహ్వానించారు.

త్యాగానికి, సేవకు ప్రతీక పోలీసు శాఖ

- కలెక్టర్ కె.శశాంక, ఎస్పీ సంగ్రాం సింగ్ పాటిల్

నవతెలంగాణ-మహబూబాబాద్

త్యాగానికి సేవకు ప్రతీకగా పోలీస్ శాఖ నిలుస్తుంది అని జిల్లా కలెక్టర్ కే శశాంక, జిల్లా ఎస్పీ సంగ్రాం సింగ్ పాటిల్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో జిల్లా కలెక్టర్, ఎస్పీ పాల్గొని పోలీసు అమరవీరులకు ఘన నివాళులు అర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ1959 అక్టోబర్ 21 నాడు భారత భద్రతా దళాలపై చైనీయులు చేసిన దాడిలో అమరత్వం పొందిన దళాలకు స్మారకంగా నేడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్‌డే) నిర్వహిస్తున్నామని, విధి నిర్వహణలో పోలీస్ శాఖలో పనిచేస్తూ ఎన్నో ఒడి దిడుగులను ఎదుర్కొని విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరులకు ఘన నివాళులు అర్పించడంతోపాటు వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఖాకీ యూనిఫామ్ త్యాగానికి, సేవకు ప్రతీకగా నిలుస్తుందని, కర్తవ్యాన్ని నిర్వర్తించడంతో పాటు సమాజానికి తోడ్పాటు అందించడంలో పోలీస్ శాఖ ముందంజలో ఉంటుందని కలెక్టర్ కే.శశాంక అన్నారు. ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అమరులైన పోలీసుల జీవితాలను మనం మార్గదర్శకంగా,ఆదర్శంగా మలుచుకుంటూ ప్రజా సేవకు, ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణకు పునరంకితం కావడమని, ఉగ్రవాదం, నక్సలిజం వంటి విచ్చిన్నకర శక్తులతో నేరాలకు ఘోరాలకు పాల్పడే అసాంఘిక శక్తులతో అనుక్షణం పోరాడవలసి రావడంతో పోలీసు ఉద్యోగం కత్తిమీద సాములాగ ఎంతో ప్రమాదకరంగా పరిణమించిందనీ ఎస్పి అన్నారు. అనంతరం పోలీస్ విధులలో ప్రాణాలను అర్పించిన వారి పేర్లు చదివి వారిని స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు డిఎస్పీలు టి.సత్యనారాయణ, జి.వెంకటేశ్వర బాబు, ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరడం కాయం : ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయడం ఖాయమని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు శనివారం మండలంలోని ఫతేపురం, పోలేపల్లి గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ పల్లె పల్లెకు ఝాన్సీ రెడ్డి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో బతుకమ్మలు బోనాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో దుర్గామాత ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి సభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో చేసింది ఏమీ లేదన్నారు. రాబోయే ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలను చూసి ఓట్లు వేయాలని గ్రామప్రజలను కోరారు. పాలకుర్తి నియోజకవర్గంలో దయాకర్ రావును ఇంటికి పంపించాలని దమ్ముంటే కాంగ్రెస్ కార్యకర్తలపై ఎలాంటి కేసులు పెట్టకుండా ఎన్నికల్లో గెలవాలని సవాల్ విసిరారు. తాను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఎమ్మెల్యే జీతం డబ్బులను కూడా విద్య ఆరోగ్యానికి ఖర్చు పెడతానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, గ్రామ సర్పంచ్ గూడెల్లి సోమ నరసమ్మ, ముత్తినేని సోమేశ్వరరావు తొర్రూర్ పట్టణ అధ్యక్షులు సోమరాజశేఖర్, నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వం లేని వ్యక్తికి మండలంలో చోటు కల్పించడం సరైంది కాదు : మల్లేశం

నవతెలంగాణ-నెల్లికుదురు



కాంగ్రెస్‌లో ప్రాథమిక సభ్యత్వం లేని వ్యక్తులకు మండల స్థాయిలో పదవులు కేటాయించడం సరైంది కాదని కాంగ్రెస్ పార్టీ ఆలేరు గ్రామ శాఖ అధ్యక్షుడు కాలేదు మల్లేశం, సీనియర్ నాయకుడు కోరా శ్రీనివాస్ మైనార్టీ మండల నాయకుడు గౌస్ అన్నారు. మండల కేంద్రంలో ఆలేరు గ్రామ కాంగ్రెస్ నాయకులతో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. మండలంలోని ఆలేరు గ్రామంలో కాంగ్రెస్‌లో కష్టపడి పదవులు లేకుండా కృషి చేస్తున్నామని, ఈ మధ్య కాలంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవ రెడ్డి, మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు కలిసి పార్టీలో గుర్తు లేని వ్యక్తులకు కనీసం పార్టీలో సభ్యత్వం తీసుకొని వ్యక్తి ఆయన మంద రవికి మండల స్థాయిలో పదవి ఇవ్వడం ఎంత వరకు సమంజసమన్నారు. మంద రవి అనే వ్యక్తి బీఆర్ఎస్ వ్యక్తులతో ప్రక్క గ్రామంలో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశాడన్నారు. ఇకపై పార్టీకి నష్టపరిచే విధంగా కార్యకర్తలకు ఇబ్బంది కలిగించే కార్యక్రమాలు చేపడితే ఎంతటి వ్యక్తులైన సహించేది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందరం కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి తప్ప వర్గ విభేదాలు చేసే విధంగా మండల, జిల్లా స్థాయి నాయకులు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన వారిని దగ్గరికి రానిచ్చే పరిస్థితి లేదని అవసరమైతే వారిని తరిమికొడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, సురేష్, రమేష్, నరేష్, శివ, సురేష్ పాల్గొన్నారు.

భద్రకాళి ఆలయంలో చండీ హోమం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

భద్రకాళి ఆలయంలో శనివారం శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా చండీ హెూమం కార్యక్రమం భద్రకాళి దేవస్థానం పూజారి వరంగల్ నాగరాజు శర్మ తాడేపల్లి నవీన్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాలు హోమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాదరావు, ముఖ్య కార్యనిర్వాహణాధికారి వెలుగు మురళి, విజయ్ భాస్కర్, సంతోష్, సుమన్, శ్రీనివాస్, సునీత, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

రావిరాల శ్రీరామగిరి గ్రామ అధ్యక్షుని ఎన్నిక

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన బండపల్లి కృష్ణ, శ్రీరామగిరి గ్రామానికి చెందిన బెల్లి నరసయ్యలను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమించినట్లు ఆ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల యాదవ రెడ్డి మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ తెలిపారు. మండలంలోని పార్వతమ్మ గూడెం గ్రామంలో వారికి నియామక పత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికార మండల ప్రతినిధి గొట్టిముక్కల వెంకటరెడ్డి, నాయకులు శ్రీపాల్ రెడ్డి, సతీష్, ఆవుల వెంకన్న, గంజి గోవర్ధన్, బత్తిని పార్థసారథి, మెరుగు వెంకన్న, నాగయ్య, సందీప్, సతీష్, రఘుపతి, అన్నయ్య, వీరన్న, సాగర్, శ్రీకాంత్, ఎల్లయ్య, తవిసి రాకేష్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని ఆ పార్టీ మండల సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అవుతాపురం గ్రామానికి చెందిన బెల్లంకొండ అనిల్ (38) అనారోగ్యంతో మృతి చెందగా నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తల కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మెరబోయిన రవి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల స్వామి, సుధాకర్, బొమ్మెరబోయిన ప్రభాకర్, సోమయ్య, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కాసోజు సోమాచారి, చాట్ల లక్ష్మీనారాయణ, కాసోజు నరసింహా చారి, గదెరాజు వెంకటేష్, ఓరుగంటి శివకుమార్ గౌడ్, బొమ్మెరబోయిన రాజు, పాలబిందెల సంపత్, పగిడిపాల హరీష్,. బోదేపల్లి సందీప్, పగిడిపాల గోపాల్, బచ్చు ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

ఇల్లందులో బీఎస్పీ అభ్యర్థి గెలుపు ఖాయం

నవతెలంగాణ-గార్ల

రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గంలో బిఎస్‌పి పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయం అని అ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు బాదావత్ ప్రతాప్ అన్నారు. బిఎస్‌పి పార్టీ అధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అంశాలను ప్రచారం చేస్తూ శనివారం సీతంపేట నుండి ర్యాలీ నిర్వహించి మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ రాష్ట్రంలో 90 శాతంకు పైగా ఉన్న బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాధికారం కోసం అంబేద్కర్ ఆశయసాధనకొరకు ఏర్పడిన బిఎస్‌పి పార్టీని రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు అందరించాలని కోరారు.



కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి
- ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్
- కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఇనుగుర్తి



కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టడంతో పాటు, 60ఏండ్ల పాలనలో కరెంట్ కష్టాలు, ప్రజల బాధలు ఎలా ఉండేవో నేటి తరానికి వివరించాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు వద్దిరాజు కిషన్ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన బూత్ స్థాయి కమిటీ సభ్యుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, బూత్ స్థాయి కమిటీ మెంబర్లు గ్రామాల్లో ప్రతి ఓటరును కలిసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించి ఓట్లు అభ్యర్థించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ ఎత్తులను చిత్తు చేయాలని పిలుపునిచ్చారు. తొమ్మిదేండ్ల పాలనలో మహబూబాబాద్ జిల్లాను ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తు, ఇనుగుర్తి మండలాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి తెచ్చామని తెలిపారు. రాష్ట్రంలో నిరాటంకంగా కొనసాగుతున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి మరోసారి పట్టం కడుతాయని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం బిజెపి కాంగ్రెస్ పార్టీ నుండి లాలూతండా,మండల కేంద్రంలోని యాదవ కుటుంబాలు, మహారాజ్‌ల కుటుంబాలు పార్టీలోకి చేరారు. వారికి శంకర్ నాయక్ పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలోఎలక్షన్ ఇంచార్జ్ జాటోత్ హరినాయక్, ఎంపీపీ ఓలం చంద్రమోహన్, జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నీలం దుర్గేష్, పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, కేసముద్రం మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్, కముటం శ్రీను, సర్పంచ్ దార్ల రాంమూర్తి, ప్రధాన కార్యదర్శి గండు నాగన్న గౌడ్, ఆర్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మాలోతు మగ్యానాయక్, సత్యనారాయణ రావు, ఎంపీటీసీ పింగిలి రజిత శ్రీనివాస్, ఉప సర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, అయ్యగారి పెల్లి సర్పంచ్ మామిడి శోభన్, చిన్నతండ సర్పంచ్ అరుణ హరిచంద్ నాయక్, లాలు తండా సర్పంచ్ జాటోత్ రామన్న, ఎంపీటీసీ-3 మాలోత్ మంజుల మంగ్య నాయక్, బీఆర్ఎస్ నాయకులు సట్ల బిక్షం, పట్టణ మహిళా అధ్యక్షురాలు కొంతం శైలజ, మండల యూత్ సోషల్ మీడియా ఇంచార్జ్ దార్ల భాస్కర్, గాడుదుల రాజన్న, గుండెబోయిన కుమారస్వామి, బోళ్ల కొమురయ్య, బూర రజినీకాంత్, గోపందాస్ కృష్ణ, పసునూరి శ్రీకాంత్, బూర రాజేష్,నాగరాజు, రాకేష్, ఉమేష్, బొబ్బిలి మల్లారెడ్డి, కందునూరి వెంకన్న గౌడ్, ఉమా గాని మల్లయ్య గౌడ్, సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధి అవకాశాలకై పోరాడుదాం

- ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ వలీఉల్లాఖాద్రి

నవతెలంగాణ-మహబూబాబాద్



ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాల కోసం యువత పోరాడాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ వలీవుల్లా ఖాద్రి పిలుపు నిచ్చారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక వీరభవన్ తోట విజయ ప్రాంగణంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రెండవ మహాసభలను నిర్వహించారు. ఏఐవైఎఫ్ జెండాను ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వల్లి ఉలఖద్రి ఎగరవేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వీరవిల్లి అధ్యక్షతన జరిగిన మహాసభలో వలి ఉలఖద్రి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం యువత పోరాటం సాగించాలన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఓడించాలని యువతకు పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఎన్నికలలో ఇచ్చిన నిరుద్యోగ భృతి ఇంతవరకు ఏ ఒక్కరికి ఇవ్వకపోవడం యువతపై కక్ష సాధింపు అని అన్నారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగ ఉపాధి కల్పన కల్పిస్తామని ఇచ్చిన మాట ఏమైందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన, ఉద్యోగ భద్రత జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో యువతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. అక్టోబర్ 29, 30 న హైదరాబాదులో జరుగుతున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పొందుపరిచినటువంటి బయ్యారం హుక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడంతో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన దొరుకుతుందని, కానీ పాలకవర్గాలు ఇంతవరకు ఉక్కు పరిశ్రమ ఊసే లేదని ఎద్దేవా చేశారు. నిరుద్యోగ యువత పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. యువతి యువకులందరూ ఉద్యోగ ఉపాధి అవకాశాలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వీరవిల్లి రవి, పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాగం లోకేష్, వెలుగు శ్రావణ్, సిపిఐ మండల కార్యదర్శి తండా సందీప్, ప్రవీణ్, అశోక్ కుమార్, మహేందర్, శేఖర్, వినయ్, పవన్, వెంకటేష్, రమేష్, సాయి, వెంకటేష్, అనిల్, బాలు తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామికి వెండి సర్వాభరణాలు సమర్పణ

నవతెలంగాణ-కురవి



శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారికి మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన భక్తుడు బొల్లా యాకయ్య లింగం భరత లక్ష్మీ దంపతులు రూ. 11 లక్షల రూపాయల విలువగల వెండితో తయారు చేయించిన సర్వాభరణాలు స్వామివారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఆలయ అర్చకులు వెండి సర్వాభరణాలకు ప్రత్యేక పూజలు అర్చనలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారికి అలంకరించారు. అనంతరం సర్వాభరణాలను ఆలయ కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణకు అప్పగించారు. యకయ్యలింగం భరతలక్ష్మి కుటుంబ సభ్యులకు గోత్రనామాలు అనుసరించి అభిషేకం నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నాగేశ్వరరావు, సరస్వతి, శివకుమార్, శ్రీలత, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ ఎస్పీ ప్రత్యేక పూజలు...

మహబూబాబాద్ అడిషనల్ ఎస్పీ చెన్నయ్య శనివారం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం మండల కేంద్రంలో ఆలయ పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి అంటే అపారమైన భక్తి నమ్మకం ఉందని, కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారంగా పిలవబడుతున్న స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.





పోలింగ్ కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని విస్సంపల్లి, చిన్నగూడూరు, జయ్యారం, పగిడిపల్లి ఆయా గ్రామాలలో శనివారం ఎంపీడీవో శ్యాంసుందర్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ సజావుగా జరిగే విధంగా కావాల్సిన సదుపాయాలు కల్పిస్తామన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

బాధిత కుటుంబాలను శనివారం టిఆర్ఎస్ నాయకులు మంత్రి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండలంలో వెలికట్ట శివారు పాలకేంద్రం సెంటర్లో నివాసముంటున్న రెడ్డి హెూటల్ నిర్వాహకుడు వెంకట్ రెడ్డి, బజాజ్ షోరూం యజమాని కోటి రెడ్డి తండ్రి కొనతల జగ్గారెడ్డి(85), ఖానాపురం గ్రామానికి చెందిన ఐకెపి వివోఏ రవీందర్ తండ్రి ఇదినూరి ఇస్తారి (80) అనారోగ్య కారణాలతో చనిపోగా మండల టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి మధుకర్ రావు, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ మంగళ పెల్లి శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పసుమర్తి సీతారాములు, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు మృతదేహాలకు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో తక్కళ్ళపల్లి దేవేందర్ రావు, బత్తుల యాకయ్య, దీకొండ బాలకృష్ణ, సంతోష్, శెట్టి పెల్లి ఉమారాణి, ముదుపు రవీందర్ రెడ్డి, మాచర్ల రమేష్, మూడు వెంకట్రెడ్డి, మాచర్ల వీరేష్ పాల్గొన్నారు.

ఇసుక మాఫియాకు 'కోడ్' వర్తించదా..?

నవతెలంగాణ-దంతాలపల్లి



మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రానికి సమీపంలోని ఆకేరు వాగు కేంద్రంగా బొడ్లాడ, దంతాలపల్లి, కుమ్మరికుంట్ల, తదితర గ్రామాల్లో ప్రభుత్వ పథకాల పేరిట అనుమతులు తీసుకొని ఇసుక ప్రైవేటు వ్యక్తులకు తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ఇసుకను రూ 4వేలు నుంచి 6వేలు వరకు వరకు విక్రయిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసుల చెక్ పోస్టును దంతాలపల్లి శివారులోని పెట్రోల్ బంకు వద్ద ఏర్పాటు చేశారు. దర్జాగా ఇసుక పోలీసుల ముందు నుంచే ట్రాక్టర్ల ద్వారా రాత్రి,పగలు తేడా లేకుండా ఇష్టం వచ్చినట్లు ఇసుక తరలిస్తున్నారు. అధికారులు మాత్రం చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. ఈ వ్యవహారం ప్రజాప్రతినిధులు అధికారుల కనుసైగలో నడుస్తుందేమోనని మండల ప్రజలు శనివారం గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా ఇసుక మాఫియా పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కోలాటం మహిళలకు చీరల పంపిణీ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

మండలంలోని కేసముద్రం విలేజీ చైతన్య నగర్ కాలనీకి చెందిన 25 మంది కోలాటం గ్రూప్ మహిళలకు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శనివారం చీరలు అందజేశారు. ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండగ అన్నారు. రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దామరకొండ ప్రవీణ్ మాట్లాడుతూ సమ్మిగౌడ్ ఫౌండేషన్ ద్వారా సమ్మయ్య గౌడ్ చేస్తున్న సేవలను అభినందించారు.అనంతరం గ్రూప్ మహిళలు సమ్మయ్య గౌడ్‌ను, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దామరకొండ ప్రవీణ్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పందుల ఎల్లమ్మ, వళ్ళందాస్ ప్రమీల, గుడెల్లి పద్మ, భాగ్యమ్మ, సావిత్ర, కళమ్మ, సంధ్య, స్వప్న, యశోద, రేణుక, మహేశ్వరి, మంగమ్మ, ఎల్లమ్మ, సంధ్య, కౌలమ్మ, విజయ, అరుణ, శిరీష, వసంత, నిఖిత, సాగరిక, సంగీత, రాధలు పాల్గొన్నారు.

బహుజన రాజ్యం కోసం యువత రాజకీయాల్లోకి రావాలి

- బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరుశరాములు

నవతెలంగాణ-చిన్నగూడూరు

బహుజన రాజ్యం కోసం యువత రాజకీయాల్లోకి రావాలని బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు అన్నారు. శనివారం మండలంలోని మంగోళిగూడెం గ్రామంలో బీఎస్పి మండల అధ్యక్షుడు డెంకల నవీన్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరై మాట్లాడారు. డోర్నకల్ నియోజకవర్గం గడీల పాలన కారణంగా సబ్బండ వర్గాలు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు లేక విలవిలాడుతున్నారన్నారు. అక్రమ చీకటి వ్యాపారాలను అధికార పార్టీ నాయకులే అధికారాన్ని అడ్డం పెట్టుకొని నడిపిస్తున్నారని ఆరోపించారు. బహుజన రాజ్యం కోసం ఆరెస్పి నాయకత్వంలో బీఎస్పీ వెంట బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, మైనారిటీలు, అగ్రకుల పేదలు కలిసి నడవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మరిపెడ మండలాధ్యక్షులు జినక కృష్ణమూర్తి, స్థానిక నాయకులు యాకాలపు హరీష్ గౌడ్, గుగులోత్ అజయ్ నాయక్, మహేందర్ గౌడ్, భాస్కర్ నాయక్, నవీన్ నాయక్, ప్రవీణ్ నాయక్, నంద నాయక్, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్తకు 5 లక్షల బీమా పథకం

నవతెలంగాణ-మరిపెడ

జనసేన పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్త భద్రత, భరోసా కోసం 5 లక్షల రూపాయల ప్రమాద భీమా, ప్రమాదానికి గురైతే 50 వేల మెడికల్ పాలసీని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో అందిస్తున్న నేపథ్యంలో క్రియాశీల సభ్యత్వ కార్యక్రమం మొదలు పెట్టారనీ జనసేన పార్టీ డోర్నకల్ నియోజక వర్గ నాయకులు చింత రమేష్ అన్నారు. శనివారం మరిపెడ మండలంలోని రాంపురం గ్రామంలో జనసేన కార్యకర్తలకు, ప్రజలకు బ్యాగులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో 300కు పైగా సభ్యత్వాలను 7 మండలాల నాయకులకు అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రేఖ రమేష్ యాదవ్,జలగం సందీప్ గౌడ్,జినక రమేష్,డి ప్రవీణ్ ముదిరాజ్, మార్క మనోజ్ కుమార్ గౌడ్, గుగులోత్ సతీష్ నాయక్, అడిదల సాగర్ పటేల్, పాప్ లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు సీఎం కేసీఆర్‌కు ఏటీఎం

- బీజేపీ అధికార ప్రతినిధి బుల్లెట్ కృష్ణ నాయక్

నవతెలంగాణ-మరిపెడ

కాళేశ్వరం ప్రాజెక్టు సీఎం కేసీఆర్‌కు ఏటీఎం అయిందని కోట్ల కాజేశారని మహబూబాబాద్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి బానోత్ (బుల్లెట్) కృష్ణ నాయక్ అన్నారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీస్‌ల తూటాలకు ప్రాణాలు ఎదురొడ్డి తెలంగాణ పోరాటం చేసిన ఉద్యమకారుల త్యాగాలతో మాత్రమే తెలంగాణ వచ్చిందని, కెసిఆర్ ఒక్కడి వల్లనే స్వరాష్ట్రం సిద్ధించలేదని,12 వందల మంది ప్రాణ త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బంధీ అయిపోయిందన్నారు. సీఎం కెసిఆర్, కాంగ్రెస్ పార్టీ పోటా పోటీ ఉచిత పథకాలతో మేనిఫెస్టోలు ప్రకటించి తెలంగాణ ఆర్థిక మూలాలను దెబ్బ తీస్తూ చివరకు ప్రజలను బిక్షమెత్తుకునే దుస్థితికి దిగజారుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు భూక్యా కాంతమ్మ, మరిపెడ మండలాధ్యక్షుడు బింగి రమేష్, పట్టణాధ్యక్షుడు భూక్యా లింగం, నర్సింహులపేట మాజీ మండలాధ్యక్షుడు వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు హుస్సేన్ నాయక్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ వేంకటేశ్వర స్వామికి వెండి కిరీట ధారణ

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయం లో నీ శ్రీ వేంకటేశ్వర స్వామి కి గ్రామానికి చెందిన దాత తలశిల రాం బాబు , లక్ష్మి దంపతుల అల్లుడు కుమార్తె కృష్ణ ,సంయుక్త లు శనివారం వెండి కిరీటాన్ని బహుకరించి అలంకరించారు. రాం బాబు తమ ఇంటినుంచి,కుటుంబ సభ్యులు ,బంధుమిత్రులు, భక్తులతో మంగళ వాయిద్యాలు, మహిళల భ జనల తో దారి పొడవున భక్తులు పూలు , కొబ్బరి కాయలు సమర్పిస్తూ అంగరంగ వైభవంగా ఆల యానికి చేరుకుని అయ్యప్ప స్వామి ఆలయం ట్రస్ట్ ఛైర్మెన్ డా. గాంధీ కి స్వామి వారి కిరీటం అందచేయగా , ఆలయ పూజా రులు, పండిత్, మిథి లేశ్ మిశ్రా, మోహిత్ చతుర్వేది లు పూజా కార్య క్రమాలు నిర్వహించి కిరీటాన్ని భక్తుల హర్షద్వారాల మధ్య వెంకటేశ్వర స్వామికీ కిరీట ధారణ చేశారు. అనంతరం దాత రాంబాబు కుటుంబ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.

ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-చిట్యాల



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టనున్న ఆరు గ్యారెంటీ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి చేర వేయాలని టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి యమ్మాని నాగరాజు కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీ అభిమా నులకు పిలుపునిచ్చిచ్చారు. శనివారం ఆయన మాట్లా డుతూ రానున్న ఎన్నికల్లో సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేయవలసిందిగా కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు టీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల అమలులో విఫలం గురించి, ప్రజలకు వివరించాలన్నారు వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేయ బోయే 6 గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళాలి. పత్రికలు వాట్సాప్ స్టేటస్ ల ద్వారా, ట్విట్టర్ ద్వారా, ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్ ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను చైతన్యం చేసి పార్టీ ని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని కోరారు.

ముదిరాజ్‌ల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే గండ్ర

● కమ్యూనిటి హాల్ కు రూ.1 కోటి మంజూరు

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు. శనివారం ఏఎస్ ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా ముదిరాజు అభినందన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.ఈ అభినందన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్,శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్,మాజీ మంత్రి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గతంలో ఎన్నో ప్రభుత్వాల పరిపాలన చేసిన కానీ కులవృత్తులు చేసుకునేవారి గురించి ఏ ఒక్కరు ఆలోచించలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు గౌరవము దక్కిందని తెలిపారు.ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బండ ప్రకాష్ ను రాజ్యసభ సభ్యుడిగా గౌరవించిందని, అదేవిధంగా తిరిగి మళ్ళీ శాసన మండలి సభ్యుడిగా, మండలి డిప్యూటీ చైర్మన్ గా నియమించి ముదిరాజు కులస్తులకు కేసీఆర్ పెద్దపీట వేశాడని తెలిపారు. రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో నీలి విప్లవం మొదలైందని, గతంలో ప్రజా ప్రతినిధులకు చేరువులపై హక్కులు ఉండేవని ,కేసీఆర్ నాయకత్వంలో పూర్తి స్థాయిలు చేరువులపై హక్కులు కల్పించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వం గాని అన్నారు.పూర్తి స్థాయి రాయితీతో చేపపిల్లలను అందించిన విషయాన్ని ముదిరాజు సామాజిక వర్గ ప్రజలు గమనించాల ని కోరారు.భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో ముదిరాజ్ కులస్థుల ఆత్మగౌరవ ప్రతీకగా చాలా కమ్యూనిటీ హాల్ ల నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగిందని జిల్లా కేంద్రంలో ముదిరాజ్ భవనానికి 30 గుంటల భూమితో పాటు కోటి రూపాయల నిధులను కేటాయించడం జరిగిందని వివరించారు. ఇప్పటికే భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో ముదిరాజు సోదరులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించామని రాబోయే ఎన్నికల్లో మరింత స్థానం కల్పిస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా ఉన్న గండ్ర వెంకటరమణ రెడ్డిని అట్లాగే ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవిధంగా మీరందరూ ఆశీర్వదించాలని వారు ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మొగులపల్లి జెడ్పిటిసి జోరుక సదయ్య జిల్లాలోని ముదిరాజులు తదితరులు పాల్గొన్నారు.





● బీఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో సమగ్ర అభివృద్ధి

● ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బీఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో భూపాలపల్లి సమగ్ర అభివృద్ధి జరిగిందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సైతం నెరవేర్చడం జరిగిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. 2018 ఎన్నికల్లో భూపాలపల్లి పట్టణ ప్రజలు నామీద నమ్మకం ఉంచి ఓటు వేసిన క్రమంలో పట్టణవాసులకు కావాల్సిన ప్రతి సౌకర్యాలను తీర్చి మళ్లీ మీ ముందుకు వస్తున్నానని అన్నారు శనివారం రోజు భూపాలపల్లి పట్టణంలోని 4,5,6,7,23,24,25,26వ వార్డుల భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి భూపాలపల్లి ఎన్నికల ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య తో కలిసి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు... ఒక్కసారి ఓటు వేస్తే భూపాలపల్లి పట్టణంలో ప్రధాన సమస్యలుగా ఉన్న నీటి సమస్యలను తీర్చేయడం జరిగిందని నాడు ఎన్నికల హామీల్లో ఇచ్చినటువంటి మెడికల్ కాలేజ్, సింగరేణి కార్మికులకు 1000 క్వార్టర్స్, రెండు పడకల ఇండ్ల నిర్మాణాలను ప్రతి వార్డుల్లో అంతర్గత రోడ్ల నిర్మాణాలను భూపాలపల్లి పట్టణానికి నాలుగు దిక్కులుగా ఉన్న శివార్లకి స్మశాన వాటికలు ఏర్పాటును సెంట్రల్ లైటింగ్ సిస్టమని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భూపాలపల్లి పట్టణానికి బ్రతుకుతెరువు కోసం వచ్చి ఇక్కడే స్థిరపడిన యాదవ కాలనీ, కృష్ణ కాలనీ, సుభాష్ కాలనీ వాసులకు ప్రభుత్వంతో మాట్లాడి సింగరేణి సంస్థలో ఉన్నటువంటి భూమిని ప్రభుత్వానికి అందజేసి ప్రత్యేక జీవం ద్వారా ఆయా కాలనీవాసులకు శాశ్వత ఇల్లా రిజిస్ట్రేషన్ పట్టాలను అందించి ఈరోజు మీ ముందుకు వచ్చానని తెలిపారు. రేషన్ షాపులలో నీటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రత్యేక చొరవతో భూపాలపల్లి పట్టణంలో వందల కోట్ల నిధులతో అభివద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల సమయంలో మరోసారి అవకాశం కల్పిస్తే ఈ యొక్క ప్రభుత్వాన్ని ఒప్పించి మెప్పించి జిల్లాకు మైనింగ్ ఇంజనీరింగ్ కళాశాల తీసుకొస్తానని భూపాలపల్లి పట్టణానికి సమగ్ర ప్లానింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు అన్నివిధాల సౌకర్యాలకు మెరుగుపడేలా చూస్తానని తెలిపారు. నూతనంగా ఏర్పడిన జిల్లా కేంద్రంలో భూపాలపల్లి జిల్లాలో ఉన్నటువంటి ప్రధాన కులాలకు వారి ఆత్మగౌరవ భావనాలకు ప్రభుత్వ స్థలాలను అందించి, రూ.10కోట్ల మేర భవన నిర్మాణాలకు నిధులను కేటాయించడం జరిగిందని తెలిపారు. పరోక్షంగా కానీ ప్రత్యక్షంగా కానీ ఏ విధమైన కోపతాపాలు లేవని స్పష్టం చేశారు. ప్రజలకు కావాల్సిన పనులను చేస్తా అంతే కాని అబద్ధపు మాటలు చెప్పడం రాదన్నారు. నేను కన్నీళ్లు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే నాయకుడిని కాదని వివ రించారు. అభివృద్ధి చేసినా, అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పి ఎస్ సి ఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి: ఎస్పీ



నవతెలంగాణ-ములుగు

పోలీస్ అమరవీరులు చేసిన త్యాగాలు మరువలేనివనీ వారి ఆశయాలను కొనసాగిద్దామనిఅమరుల స్ఫూర్తి గా స్మృతి పరేడ్ ను జిల్లా ఎస్పీ గౌష్ ఆలం నిర్వహించారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ శనివారం జిల్లా ఎస్పీ గౌష్ ఆలం అమరవీరుల కుటుంబాలను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరిపించారు.విధులు నిర్వహిస్తూ అనేక సందర్భాలలో అమరులు అయిన పోలీసు వీరుల త్యాగాలను గుర్తు చేస్తూ జిల్లా ఎస్పి గౌష్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్, ఏఎస్పి ఏటూరునాగారం సిరిశెట్టి సంకీర్త్ లు పోలీస్ అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి గౌరవ వందనంగా సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసుల జీవితాలనే మనం మార్గదర్శకంగా తీసుకోవాలని, పోలీసు జీవితం ముళ్ళ మీద నడక వంటిదని, అవిశ్రాంతంగా ప్రజల ధన మాన ప్రాణాలకోసం నిరంతరం పనిచేయవలసి ఉంటుందని అందుకుగాను కుటుంబానికి సైతం దూరంగా ఉండడం జరుగుతుందని తెలియచేస్తూ అమరులైన పోలీస్ వీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి సదానందం,డిఎస్పి రవీందర్,ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ దయాకర్,సిఐ ములుగు రంజిత్ కుమార్, సిఐ పస్రా శంకర్,ఆర్ఐ అడ్మిన్ సతీష్, ఆర్ఐ సంతోష్, ఆర్ఐ వెంకటనారాయణ,ఎస్ఐ ములుగు వెంకటేశ్వర్, ఎస్ఐ తాడ్వాయి ఓంకార్, ఎస్ఐ డిసిఆర్బి కమలాకర్, ఎస్ఐ మధులిక తదితర సిబ్బంది పాల్గొన్నారు.

లైంగిక వేధింపుల నుండి బాలలను రక్షించడం మన అందరి భాధ్యత

నవతెలంగాణ -ములుగు



లైంగిక వేధింపుల నుండి బాలలను రక్షించడం మన అందరి భాధ్యత అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీవీపీ లలితా శివ జ్యోతి అన్నారు. జిల్లా కోర్టు సమావేశపు హాల్లో శనివారం జిల్లా స్థాయి కో ఆర్డినేషన్ సమావేశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్వహించారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి లలితా శివజ్యోతి మాట్లాడుతూ బాలలపై రోజురోజుకు లైంగిక వేధింపులు పెరుగుతున్నాయని, ఇది సమాజానికి మంచిది కాదని, బాలల పట్ల జరుగుతున్న లైంగిక వేదింపులను అరికట్టుట మన అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు బాలలకు స్నేహ పూర్వక వాతావరణం కలిపించి - బాలల హక్కులను సంరక్షించాలని పేర్కొన్నారు. ఈ సదర్భంగా ఆమె జిల్లాలో రిజిస్టర్ అయిన ఫోక్సో కేసులు, వారికీ అందిస్తున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా సంక్షేమ అధికారిని ఇపి ప్రేమలత వివరిస్తూ భాదిత బాలలను తాత్కాలిక వసతి అవసరమైన వారికి సఖి కేంద్రంలో వసతి కల్పిస్తున్నామని వారికి కౌన్సిలింగ్ ద్వారా మనో ధైర్యాన్ని నింపుతున్నామని, బాధిత బాలలను వివిధ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాటశాలలో చేర్పించి ఉత్తమ విద్యను అభ్యసించేలాగా ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ములుగు వారు ఫోక్సో చట్టంపై అవగాహనా కొరకు ప్రత్యేకంగా రూపొందించిన గోడపత్రికలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీవీపీ లలిత శివజ్యోతి, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డి వేణుగోపాల్, ఎటూరునాగారం ఏఎస్పి సంకిర్త్,ములుగు డిఎస్పి ఎన్ రవీందర్, జిల్లా సంక్షేమ అధికారి ఇపి.ప్రేమలత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్, సిడిపిఓ స్వాతి లతో కలిసి గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు, పస్ర సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్ డిసిఆర్బి, ములుగు, పస్ర, వెంకటాపూర్, కోర్టు పోలీస్ కాన్స్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్ టీయూసీ మండల అధ్యక్షులుగా బండారి శ్రీనివాస్

నవతెలంగాణ -తాడ్వాయి



మండల కేంద్రానికి చెందిన బం డారి శ్రీనివాస్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదే శాల మేరకు ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్య క్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి మం డల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవేందర్ ఆధ్వర్యంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు బండారి శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను నియమించిన ములుగు ఎమ్మెల్యే సీతక్క, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు శ్రీని వాస్ రెడ్డి మండలాధ్యక్షుడు బొల్లు దేవేందర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతుగా సాయి శక్తులకు కృషి చేస్తా నన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు అర్రెం లచ్చు పటేల్, స్థానిక సర్పంచి ఇర్ప సునీల్ దొర, గోవిందరావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్ధి రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు లంజపెల్లి నరసయ్య నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవ్‌పూర్ మండలం బ్రాహ్మణపల్లికి చెందిన సుమారు 50 మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలోశు క్రవారం రాత్రి చేరారు. మండల వైస్ ఎంపీపీ బండం లక్ష్మణ్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మేసినేని వెంకటేశ్వర్‌రావు, వేంకటేశ్వర స్వామి ఆలయం చైర్మన్ పలినెని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లికి చెందిన 50మంది చేరగా వారికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజవకర్గంలో జెడ్పీ చైర్మన్‌గా పుట్ట మధూకర్ చేస్తున్న అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని, రాబోయే ఎన్నికల్లో పుట్ట మధూకర్ గెలుపు కోసమే పనిచేస్తామని వారు స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారిలో బ్రాహ్మణపల్లికి చెందినవార్డు సభ్యులు బంధు రాజయ్య, బందు రమేష్, నాయకులు మేసినేని గోపాలరావు, బందు లింగయ్య, బొందిలి రామ్మూర్తి, శ్యామని నరేష్, వర్ధం శ్రీను, శ్యామని రవి,కొండగొర్ల పవన్, ఎరివెల్లి మల్హల్‌రావు, మండపు స్వామి, దయ్యం మల్లయ్య, మండపు రాజయ్య, మండపు కిషన్, అబ్బినేని శివ, అట్టెం శ్రీకాంత్, శీలం చందు, అంబాల లక్ష్మణ్, శ్రీరాముల రమేష్, చంద్రగిరి నరేష్, పెర్క రాకేష్, పుట్టపాక శివ,పేట రాజయ్య, ఏట సురేష్, పేట కార్తీక్, అంబాలబాలయయ, కొయ్యల రవి, ఎనుగందుల మల్లయ్య, ఎనుగందుల మహేష్, బందుసాయి, అట్టెం పోతరాజుతోపాటు తదితరులు ఉన్నారు.

ఎన్నికల కోడ్ ముగిసే వరకు రూ. 50 వేల కంటే ఎక్కువ తీసుకెళ్లేందుకు అనుమతి లేదు

● పౌరుని చేతిలో బ్రహ్మాస్త్రం సీ-విజిల్

● కలెక్టర్, ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి

నవతెలంగాణ- ములుగు



ప్రజలు ఎన్నికల కోడ్ ముగిసే వరకు రూ. 50 వేల కంటే ఎక్కువ తీసుకెళ్లేందుకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో జరిగే అక్రమాలు, ఉల్లంఘనలపై ఫిర్యాదు చేసేందుకు ఎన్నికల సంఘం రూపొందించిన సీ-విజిల్ యాప్ పౌరుల చేతిలో బ్రహ్మాస్త్రంగా మారిందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఈ యాప్‌ను ఆధునీకరించడంతోపాటు ఫ్లయింగ్ స్క్వాడ్స్‌తో అనుసంధానం చేశారని అన్నారు. అక్రమాలకు సంబంధించిన ఫొటోలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తే 100 నిమిషాల వ్యవధిలోనే దర్యాప్తు చేసి ఫిర్యాదుదారుడికి తెలియచేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సమాచారం జిల్లా ఎన్నికల అధికారితోపాటు నియోజకవర్గ పరిధిలోని ఫ్లయింగ్ స్క్వాడ్‌కు సత్వరమే చేరుతుందని తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల్లో పార్టీల అభ్యర్థులు, నాయకుల అక్రమాలు, కోడ్ ఉల్లంఘనలపై సామాన్య పౌరులు సైతం నేరుగా ఫిర్యాదు చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సీ-విజిల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని, ప్రస్తుతం ఈ యాప్‌ను ఆధునీకరించి ఫ్లయింగ్ స్క్వాడ్‌తో అనుసంధానం చేయడం జరిగిందని ఎవరైనా కోడ్ ఉల్లంఘించినా, రాజకీయ పార్టీల అభ్యర్థులు, నాయకులు ఓటర్లకు డబ్బులు, మద్యం, బహుమతులు పంచినా ఆ వివరాలతో నేరుగా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. అలాగే ఎన్నికల ప్రచార సమయంలో అనుమతులు లేకుండా లౌడ్ స్పీకర్లు వాడినా, ర్యాలీలు తీసినా, నిబంధనలు ఉల్లంఘించినా, కుల, మతాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా ఫిర్యాదు చేసే వెసులుబాటు ఈ యాప్ ద్వారా కల్పించారని తెలిపారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఇప్పటివరకు 07 ఫిర్యాదులు అందాయని తెలిపారు.ఈ యాప్‌ను గూగుల్, యాపిల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్లే స్టోర్‌కు వెళ్లి సీ-విజిల్ యాప్ అని టైప్ చేయగా.. 8.41 ఎంబీ ఉన్న యాప్ డౌన్‌లోడ్ అవుతుందని అన్నారు. యాప్‌ను ఓపెన్ చేసి భాషను ఎంచుకోవడం తదుపరి అక్కడ సూచించే వివిధ నిబంధనలను అంగీకరిస్తున్నట్లుగా టిక్ చేయాలని అనంతరం సీ-విజిల్ ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా అనే యాప్ సెల్‌ఫోన్ స్క్రీన్‌పై కనబడుతుందని వివరించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనల ప్రకారం ప్రచారం నిర్వహించుకునే ఆడియో వీడియోలకు అనుమతి జారీ చేస్తామని, ఎంసిఎంసి అనుమతి లేకుండా ప్రచారంలో ఆడియో వీడియోలు వినియోగిస్తే వెంటనే సంబంధిత అభ్యర్థి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎం సి ఎం సి నోడల్ అధికారి అదనపు కలెక్టర్ లోకల్ బాడీ డి ఎస్ వెంకన్న సెల్ 7331122631 సంప్రదించాలని ఆమె అన్నారు.

● ఈవీఎంల మొదటి రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం ల మొదటి రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో గల ఈవీఎం గోడౌన్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్స్ ల మొదటి రాండమైజేషన్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ అంకిత్ తో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లోని ములుగు నియోజక వర్గంనకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ (ఈవీఎం) కేటాయింపు ప్రక్రియ పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయభాస్కర్, రవీందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎన్నికల సమన్వయ కమిటీలోకి దేవ్ సింగ్

నవతెలంగాణ-ములుగు



ములుగు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులుగా రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ భూక్య దేవ్ సింగ్ ను నియమిస్తున్నట్లు ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్చార్జి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రక టించారు. ఇటీవల కేటీఆర్ సమక్షంలో దేవ్ సింగ్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యం ప్రస్తుతం పనిచేస్తున్నారు. నాగజ్యోతిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ములుగు ఎన్నికల ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. తనను కమిటీలో కి తీసుకున్నందుకు దేవ్ సింగ్ కతజ్ఞతలు తెలిపారు. తనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెడతానని, భారీ మెజారిటీతో నాగజ్యోతిని గెలిపి ంచేందుకు శాయశక్తుల కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.

సంక్షేమ ప్రభుత్వానికే ప్రజలు పట్టం కడతారు: ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

● కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లోకి చేరికలు

నవతెలంగాణ-మంగపేట

రాష్ట్రాభివృద్ధికి బాటలు వేస్తూ సంక్షేమానికి పాటు పడుతున్న ప్రజా సంక్షేమ ప్రభుత్వమైన బీఆర్ఎస్ ప్రభుత్వానికే ప్రజలు పట్టం కడతారని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. శనివారం మండలంలోని రాజుపేట, రమణక్కపేట గ్రామాల్లో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో వాడ వాడల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగజ్యోతికి స్థానిక మహిళలు కోలాటం ఆటలతో బతుకమ్మలతో ఎదురేగి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల అభిమానం చూస్తుంటే జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బారి మెజారిటీతో తనను గెలిపించి ఆశీర్వదిస్తారని అర్థమైందన్నారు. తను ఎమ్మెల్యేగా గెలిస్తే కేసీఆర్ ప్రత్యేక చొరవతో ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి బాటలు వేస్తానని తెలిపారు.

● బీఆర్ఎస్ లో చేరికలు

శనివారం మండలానికి వచ్చిన బడే నాగజ్యోతి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన చిన్నపుల్లారావు, కొప్పుల రమణ, పైయావుల నర్సింహారావు బిఆర్ఎస్ లో చేరగా నాగజ్యోతి వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ తుమ్మ మల్లారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, రాజుపేట గ్రామ కమిటీ అధ్యక్షులు -ప్రధాన కార్యదర్శి, సాంబశివరావు, నిమ్మగడ్డ ప్రవీణ్, మండల నాయకులు, యడ్లపెల్లి నర్సింహారావు, పోలిన హరిబాబు,మాలికంఠ శంకర్, శ్యాంబాబు, కొమరం రాంమూర్తి,చిట్టీమల్ల సమ్మయ్య, కృష్ణ ప్రసాద్, రాయసాహెబ్, హుషాన్, కర్రీ శ్రీను, కిరిటి, కేశవులు, కుమార్ స్వామి రెడ్డి, జయరాజు, శంకర్, తిరుపతి, గుమ్మల వీరాస్వామి, మంచాల నాగేందర్, మంగ పవన్, జబ్బ సమ్మయ్య యాలవర్తి శ్రీనివాస్, శ్యాంప్రసాద్, రవికిరణ్, ప్రవీణ్ కుమార్, నవీన్, తేజ, విష్ణు, నాగేష్, కిరణ్, రఘు, కిషోర్, సరిత, కృష్ణవేణి, సాంబులు, రమేష్, సాధనందం, నర్రా కిషోర్ , వెంకటేశ్వర్ రావు, బాబు, మహేష్, సిహెచ్.శ్రీనివాస్, వంశీ, మహేష్, రామారావు, రాజు,గొడుగు నరేష్, వెంకటేష్, రాంబాబు, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



అక్రమ నగదు మద్యం పంపిణీ అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు



● ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు

● కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో అక్రమ నగదు మద్యం పంపిణీ అరిక ట్టేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికలలో అక్రమ వైద్యం డబ్బు పంపిణీని అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యల పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ... జిల్లాలో అసె ంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా ప్రతి ఒక్కరికి సమాన అవకాశం కల్పిస్తూ నిర్వహించేందుకు అధికారులు విధులను నిష్పక్షపాతంగా పక డ్బందీగా నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు కావాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు స్పందిస్తూ వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ నుంచి వచ్చే ఫిర్యాదులు నిర్దేశిత సమ యంలో పరిష్కారం అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. ఎన్నికల సమ యంలో అక్రమ డబ్బు మద్యం పంపిణీ చేసే ఓటర్లను ప్రలోభకు పెట్టే అవ కాశం ఉందని, దీనిని నివారించేందుకు అక్రమ డబ్బు మద్యం తరలింపు పై గట్టి నిఘా ఉంచాలని, జిల్లా బార్డర్ నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, నగదు మద్యం తరలింపుపై గట్టిగా ఉంచాలని కలెక్టర్ సూ చించారు.



● పోలీస్ అమరవీరుల త్యాగం గొప్పది

నవతెలంగాణ-భూపాలపల్లి

శాంతి భద్రత రక్షణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల త్యాగం గొప్పదని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (పోలీస్ ఫ్లాగ్ డే) భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో శనివారం ఎస్పి కిరణ్ ఖరే ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. అమరవీరుల స్మారక స్థూపానికి ఎస్పి, కలెక్టర్ భవేశ్ మిశ్రా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు అంటేనే ఒక బాధ్యతాయుతమైన ఉద్యోగం అని తమ భార్య పిల్లలకు దూరమై అందరి సంరక్షణలో ఉంటారని కొనియాడారు. శాంతి భద్రతలు ఉంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. . అలాగే దేశ రక్షణలో సరిహద్దు లో శత్రు దేశాలపై వీరోచితంగా పోరాటం చేసి ప్రాణాలు విడిచిన ప్రతి సైనికునికి మనస్ఫూర్తిగా జోహార్లు తెలియ జేస్తు న్నానని కలెక్టర్ అన్నారు. అనంతరం ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ. పోలీసు అమరుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. పోలీసులు జాతి సేవకు పునరంకితం కావాలన్నారు. సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల భవిష్యత్తు మంచి కోసం ప్రాణత్యాగాలు చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతీఒక్కరూ స్ఫూర్తిగా తీసు కోవాలన్నారు. అనంతరం పోలీసు వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీస్ అమరవీరులకు రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించిన ఎస్పి, కలెక్టర్, పోలిసు అమరవీరుల కుటుంబ సభ్యులకు గృహోపకరణాలను అం దజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, భూపా లపల్లి డిఎస్పీ ఏ. రాములు, జిల్లా పరి ధిలోని సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, పోలిసు అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలిసు సిబ్బంది పాల్గొన్నారు.

తనిఖీల్లో రూ.లక్ష 50 వేల నగదు పట్టివేత

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కమలాపూర్ క్రాస్ రోడ్ వద్ద సిఐ రామ్ నర్సింహారెడ్డి ఆధ్వ ర్యంలో శనివారం ఎస్సై శ్రావణ్ కుమార్ వాహనాల తనిఖీ చేప ట్టారు. ఈ క్రమంలో నల్ల మొక్క రవి వద్ద రూ.లక్ష 50 వేలు, సాద సురేందర్ రెడ్డి వద్ద 165 గ్రాముల బంగారు ఆభరణాలు సీజ్ చేయడం జరిగింది. ఇద్దరి వద్ద సీజ్ చేసిన వస్తు వులను తగు చర్య గురించి భూపాల్ పల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలం నగ రంపల్లి గ్రామానికి చెందిన పలు వురు బిఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం భూపాలపల్లి నియో జకవర్గ ఇన్చార్జి గండ్ర సత్య నారాయణ రావు ఆధ్వర్యంలో చేరారు చేరిన వారి వివరాలు జీడి రాజ్ కుమార్‌పశుల భద్రయ్య, బండారి నాగరాజు, తనికొండ నాగరాజు, అరకోండా భద్రయ్య,జీడి సుమన్, ఆరకుండా ప్రవీణ్ పశువుల నర్సయ్య మునిగాల తిరుపతి తదితరులు చేరారు.

నేషనల్ అవార్డుకఅందుకున్న...ఆన్‌సాన్‌పల్లి సర్పంచ్

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని ఆన్ సాన్ పల్లి గ్రామానికి గుగులోత్ జగన్ నాయక్ నేషనల్ అవార్డుకు అందుకున్నట్లుగా అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ వంగ కుమారస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అవార్డు కమిటీ నేషనల్ చైర్మన్, (బీఎస్ఏ) భారతీయ సాహిత్య అకా డమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకష్ణ చేతులమీదుగా దేశ రాజధాని ఢిల్లీలో అవార్డు అందుకున్నట్లుగా తెలిపారు..ఏటా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు సాహిత్యాన్ని తీసుకపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ కారులకు, సంఘసేవకులకు, రచయితులకు, కవులకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డులు అందజేస్తున్నట్టు తెలిపారు. ఈనెల 18న దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఆలిండియా బహుజన రైటర్స్ 4వ నేషనల్ కాన్ఫ రెన్స్ సందర్భంగా బెస్ట్ సర్వీస్ సొసైటీ అవార్డును సభావట్ నాగరాజు నాయక్ కు అందజేసినట్లుగా తెలిపారు. ఆలిండియా లోని 27 రాష్ట్రాల నుంచి సుమారు వెయ్యి మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కు హాజరైనట్లుగా చెప్పారు.

జాతీయ సమైక్యత శిక్షణ శిబిరానికి ఎన్‌సీసీ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి



ఈ నెల21నుండి నవంబర్ 1వరకు సికింద్రాబాద్ లో జరుగు ఎన్సిసి జాతీయ సమైక్యత(ఏక్ బారత్ - శ్రేష్ఠభారత్) శిక్షణ శిబిరానికి మండలంలోని మొట్లపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి తొమ్మిదవ తరగతి చదువుతున్న గంట ఆకాష్,కొత్తూరి అక్షిత,గూడెపు కార్తీక్, అల్లకొండ శ్రీనిధి, జన్నే ఇందులు ఎంపికైనట్లు ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్య తెలిపారు.ఈ శిక్షణ శిబిరములో దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ఎన్సిసి విద్యార్థులు పాల్గొంటారని ఈ శిక్షణ ద్వారా వివిధ రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలు భాష, దేశభక్తి, ఒకే దేశం- మహోన్నతదేశం తదితర అంశాలతో పాటు స్నేహ సంబంధాలు, నాయకత్వ లక్షణాలు, ఆర్మీ జీవితం అనే అంశాల గురించి శిక్షణ ఇస్తారని తెలిపారు. శిక్షణ శిబిరానికి ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, ఉప సర్పంచ్ ,ఎస్ఎంసి చైర్మన్,గ్రామస్తులు అభినందించారు.

పారదర్శక ఎన్నికల నిర్వహణకు ఎన్నికల ప్రక్రియపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

- కలెక్టర్, ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగిఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయవలసిన విధులపై సెక్టోరల్ ఆఫీసర్స్, మాస్టర్ మాస్టర్ ట్రైనర్స్ లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ అంకిత్, అదనపు కలెక్టర్ డి ఎస్ వెంకన్న లతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమ, నిబంధనలపై అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండటం చాలా కీలకమని, ముఖ్యమైన నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉంటే నమ్మకంతో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించవచ్చని కలెక్టర్ అన్నారు.ఎన్నికల సమయంలో పాటించాల్సిన విధులపై ఎన్నికల కమిషన్ అందించే పుస్తకాలను సంపూర్ణంగా చదవాలని, ముఖ్యమైన సెక్షన్, నిబంధనలు హైలైట్ చేసుకోవాలని, మనం నిబంధనల ప్రకారం ప్రవర్తిస్తే



ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావని అన్నారు. పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాలలో పాటించాల్సిన నిబంధనలు, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్ మధ్యలో కనెక్షన్, ఓటింగ్ కంపార్ట్మెంట్ రూపొందించడం, ఓటరు గోప్యంగా తన ఓటు హక్కు వినియోగించేందుకు అవకాశం కల్పించడం వంటి ఏర్పాట్లపై ప్రెసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, వారికి ఉన్న హక్కులు, బాధ్యత లను సంపూర్ణంగా తెలుసుకొని ప్రతి పోలింగ్ అధికారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.గత ఎన్నికల సమయంలో ఎదురైన సమస్యలు, అనుభవాలను దష్టిలో ఉంచుకొని అవి పునరావతం కాకుండా వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై చర్చించాలని, ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషన్ నూతన సూచనలు ఆదేశాలు జారీ చేస్తుందని వాటిని పాటించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పిఓ అంకిత్ మాట్లాడుతూ, ప్రణాళికాబద్ధంగా ఎన్నికలు నిర్వహించుట కోసం ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలపై అవగాహన కల్పించుకొని వాటికి అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో వంద మీటర్ల పరిధిలో రెండు రోజుల వరకు ప్రిసైడింగ్ అధికారికి జ్యుడీషియల్ హక్కులు ఉంటాయని, సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, ఎన్నికల కమిషన్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని, వాటిపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ ఎం. పట్టాభి ద్వారా ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్ బి. సుదర్శన్ రెడ్డి, తహసిల్దార్లు, సెక్టోరల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్స్, తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి లో ఉద్రిక్తత వాతావరణం

- పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించే యత్నం
- డోజర్ ను అడ్డుకున్న గుడిసె వాసులు..
- వెనుదిరిగిన అధికారులు



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి లో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పేదలు వేసుకున్న గుడిసెలను రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ అధికారులు తొలగించే ప్రయత్నం చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే... జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువు సర్వే నంబర్ 280లో సిపిఐ ఆధ్వర్యంలో గత సంవత్సరం క్రితం గుడిసెలు వేసిన విషయం తెలిసిందే... కాగా శనివారం రాత్రి భూపాలపల్లి తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కే .అనిల్ కుమార్ ఆధ్వర్యంలో డోజర్ తో భూపాలపల్లి పోలీసుల బందోబస్తు నడుమ నూతనంగా నిర్మిస్తున్న సిపిఐ పార్టీ భవనంతో పాటు గుడిసెలను తొలగించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో గుడిసె వాసులు డోజర్ అడ్డగించి నినాదాలు చేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి సొత్కు ప్రవీణ్ కుమార్ డోజర్ ముందుకు కదలకుండా పడుకొని నిరసన వ్యక్తం చేశాడు. ఇదే క్రమంలో గుడిసెలను తొలగిస్తే ఆత్మహత్యలు చేసుకుంటామని పలువురు గుడిసె వాసులు అధికారులను హెచ్చరించారు. దీంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

• వెనుతిరిగిన అధికారులు

సంవత్సర కాలంగా లేనిది ఇప్పుడు గుడిసెలు తొలగించడం ఏంటని సిపిఐ నాయకులు ప్రశ్నించారు. దీంతో రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ పై అధికారుల ఆదేశం మేరకు తొలగించడం జరుగుతుందని తెలిపారు. దీంతో సిపిఐ నాయకులు ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ ను కలిసి వివరణ ఇస్తామని లిఖితపూర్వకంగా రాసి ఇవ్వడంతో అధికారులు వెను దిరిగారు.ఈ సందర్భంగా .సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ మార్, జిల్లా సమితి నాయకులు మోటపలుకు రమేష్ లు మాట్లాడుతూ...జిల్లా కేంద్రంలో గత సంవత్సరం ఇల్లు లేని నిరుపేదల గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారన్నారు. అర్ధరాత్రి గుడిసెలు తొలగించడం సరైంది కాదని, గుడిసెలను తొలగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, కే. సతీష్, పీక రవికాంత్, గోనెల తిరుపతి, పుప్పాల వనిత, సాదా మహేశ్వరి, గొట్టే సుమలత, చింతల సుజాత లతోపాటు గుడిసె వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు సుభాష్

నవతెలంగాణ-గణపురం



ధర్మరావుపేట గ్రామానికి చెందిన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్ ముదిరాజ్ టిపిసిసి సభ్యులు భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరి వెంట సుమారు 30 మంది ముదిరాజ్ నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు అనంతరం సుభాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు గెలుపు కొరకు అహర్నిశలు కషి చేస్తానని అన్నారు. వీరి వెంట గణప సముద్రం మత్స్యశాఖ చైర్మన్ మునిగాల రమేష్, మాల రవి,పెండ్యాల వెంకటేష్ తదితర ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయంలో మహాలక్ష్మి సహిత చండీహోమం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి ఏరియా వర్క్ షాప్ దుర్గా అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం మహాలక్ష్మి సహిత చండీ హెూమం నిర్వహించారు. శరన్నవరాత్రులలో ఏడవ రోజు కావడంతో అమ్మవారు ప్రత్యేక అలంకరణలో మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజ ,హెూమ కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారి ఆలయం భక్తులతో కళకళలాడింది.

• చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ ముందు చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత మండపంలో భక్తుల సహాయ సహకారాలతో శనివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



పథకాల పైనే ప్రచారమా.? పార్టీల ఎజెండా సంక్షేమ పథకాలేనా..?

- హామీల్లో స్థానిక అంశాల ఊసేది.?

నవతెలంగాణ-మల్హర్ రావు

అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి మేనిపేస్టో పై బిఆర్ఎస్, ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్, కేంద్ర ప్రభుత్వ పథకాలపై బిజేపీ పార్టీలు ఫోకస్ పెడుతున్నాయి తప్పా స్థానిక అభివద్ధి, సమస్యలపై ఫోకస్ పెట్టకపోవడం. శోచనీయం.మేనిపేస్టోలు,సంక్షేమ పథకాల పైనే ఫోకస్ పెట్టి,స్థానిక సమస్యలు, అభివృద్ధిపై ఎలాంటి హామీలు ఇవ్వకుండా వివిధ పార్టీలు ప్రచారానికి వెళ్లుతున్నాయి.గతంలో శాసన సభ ఎన్నికల సమ యంలో సంక్షేమ పథకాలతోపాటు, స్థానిక సమస్యలు, అభివద్ధి అంశాలను ఎజెండగా చేసుకొని ముందుకెళ్ళేవి. స్థానిక సమస్యలపై గతంలో మేము ఇదీ చేస్తాం అది చేస్తామన్న నేతలు ఇప్పుడు ఎన్నికల సమయంలో స్థానిక సమస్యలు, అభివృద్ధిపై మాట్లాడకపోవడంపై ప్రజల నుంచి సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.

• ఇవిగో స్థానిక సమస్యలు...

మంథని నియోజకవర్గంలోని మహాదేవపూర్, కాటారం, మల్హర్, మంథని, ముత్తారం మండలాల్లోని పలు గ్రామాల్లో ముఖ్యంగా రైతుల సమస్యలు ఎక్కువైయ్యాయి. మెడిగడ్డ,అన్నారం బ్యారేజ్ నిర్మాణాలతో బ్యాక్ వాటర్ భయంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. బ్యాక్ వాటర్ లో వేలాది ఎకరాల్లో భూములు,ఇండ్లు ముంపునకు గురైయ్యాయి.అలాగే మానేరుపై నిర్మాణం చేపట్టిన చెక్ డ్యామ్ ద్వారా మానేరు పరివాహక ప్రాంతాల్లోని వేలాది ఎకరాల పొలాలు ఇండ్లు ముంపునకు గురైయ్యాయి. భూములు,ఇండ్లు నీట మునగకుండా శాశ్వత పరిష్కారం కోసం నిపుణులచే కరకట్టలు నిర్మాణం చేపట్టాలి.వరదలతో గత మూడు సంవత్సరాలుగా రైతులకు జరిగిన కోట్ల పంటల నష్టపరిహారం అందించాలి. చిన్న కాళేశ్వరం, వళ్లెంకుంట ఎత్తిపోతల పథకాలు అసంతప్తిగా ఉన్నాయి,వాటిని పూర్తి చేయాలి. పదేళ్లుగా పెండింగ్ లో ఉన్న తాడిచెర్ల ఓసీపీకి 500 మీటర్లు డేంజర్ జోన్లో ఉన్న ఇండ్లు,భూములను జెన్కో కంపెనీ సేకరించేలా చర్యలు తీసుకొని బాధిత నిర్వాసితులకు పరిహారంతోపాటు,ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఇప్పించి నిర్వాసితులను సురక్షితమైన ప్రాంతానికి తరలించాలి. కిషన్ రావుపల్లి నుంచి భూపాలపల్లి జిల్లా కేంద్రానికి అటవీ మార్గం నుంచి తారు రోడ్డు నిర్మాణం అయ్యేలా చూడాలి. భూగర్భ జలాలు అడుగంటకుండా, రోడ్లు



ధ్వంసం కాకుండా,అడ్డు అదుపు లేకుండా అధిక వేగంతో వెళుతూ ప్రాణ నష్టం చేస్తున్న ఇసుక క్వారీల రద్దు చేసి,లారీల రవాణ అదుపు చేయాలి.రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయిస్తూ,కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి.పట్టా భూములతో సమానంగా ప్రభుత్వ భూములకు స్థానిక బ్యాంకుల్లో పంట రుణాలు ఇచ్చేలా చూడాలి.పలిమేలను .ప్రభుత్వం పేరుకే మండలంగా ప్రకటించిన అధికారులు,కార్యాలయాలు మహాదేవపూర్ లోనే ఉండటంతో ప్రజలు ఎదుర్కొంటున్నా ఇబ్బందులకు పరిష్కారం చూపాలి.నాలుగేళ్ళుగా నత్తనడకలో నిర్మాణానికి నోచుకొని ఓడెడ్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి. పోతారం నుంచి లక్కారం వరకు ఎల్ఎంఎల్ లిఫ్ట్ ఇరిగేషన్ చేపట్టడం.పెద్దపల్లి నుంచి భూపాలపల్లి రైల్వే మార్గం కలగానే మిగిలింది కాబట్టి ప్రజల కలను నెరవేర్చడం. మంథని డివిజన్ రెండు ముక్కలై ఇటు పెద్దపల్లి అటు భూపాలపల్లి జిల్లాల్లో ఉండటంతో అభివద్ధికి ఆమడ దూరంలో ఉండటం,మంథని డివిజన్ కేంద్రములో వంద పడకల ఆసుపత్రి,మెడికల్ కాలేజి,యూనివర్సిటీ తదితర స్థానిక అభివద్ధి,సమస్యలపై దృష్టి సారించాలని మంథని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

• ఎజెండా మారింది

బిఆర్ఎస్ తన మేనిపేస్టో ను విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళుతుంది. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో జోరుగా ప్రచారం చేస్తోంది.బిజేపీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను రాష్ట్రములోను అమలు చేస్తామంటోంది.కాగా నేతలు స్థానికంగా అభివృద్ధి పనుల చేపడతామని, సమస్యలు పరిష్కారం చేస్తామని ఎక్కడా ప్రస్తావించడం లేదు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు సహకరించాలి: ఎస్పీ

నవతెలంగాణ -ములుగు



రానున్న ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుటలో భాగంగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ద్వారా విడు దల చేయబడిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల నియమావళి) పై వివిధ రాజకీయ పార్టీల కార్య కర్తలకు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం నియమాలను తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యా లయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులకు కార్యకర్తలకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. 50 వేల నగదు పైబడి తరలిస్తే తగిన ఆధారాలను కలిగి ఉండాలని లేనియెడల వాటిని స్వాధీనపరచుకుంటామని ఆ తరువాత కూడా తగిన ఆధారాలు చూపిస్తే తిరిగి ఇవ్వబడుతుందని తెలిపారు.ప్రజలకు నగదు, మద్యం సారా ఇతర బహుమతులు అందచేసి తమకి పోటీ చేయమని అడగడం చేస్తే చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్పీ తెలిపారు.ఎన్నికలకు సంబంధించి బైక్ ర్యాలీ డోర్ తో డోర్ ప్రచారం వివిధ రకాల ప్రచారం కోసం సువిధ యాప్ నందు వినతి పత్రం నమోదు చేయవచ్చునని, సి విజిల్ అను యాప్ ను ఆపిల్ కంపెనీ మొబైల్ వినియోగదారులు వినతి చేయవచ్చునని, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున కుల మత ప్రచారం ద్వారా ఓటర్లను ప్రలోభ పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్ పాల్గొన్నారు.

ఎన్నికలు నిర్వహించేందుకు పక్కా కార్యాచరణ అమలు

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-భూపాలపల్లి

సజావుగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు పక్కా కార్యాచరణ రూపొందించుకుని అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర డీజీపీ అంజనా కుమార్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ... జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనల పై వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, రాజకీయ పార్టీల, అభ్యర్థుల నుంచి వచ్చే ఫిర్యాదులకు తప్పనిసరిగా 24 గంటల వ్యవధిలో తీసుకున్న చర్యల పై లిఖిత పూర్వక సమాధానం అందించాలని సూచించారు. ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి సువిధా యాప్ ద్వారా లేదా ఆఫ్ లైన్ లో వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని, క్షేత్రస్థాయిలో జరిగే ఎన్నికల ప్రచారంలో వినియోగించే ఆడియో వీడియోలను పరిశీలించి ఎంసిఎంసి ధవీకరించాలని, ప్రతి రోజూ ఎంసిఎంసి , సువిధా యాప్, ఆఫ్ లైన్ దరఖాస్తుల పై ఎన్నికల అధికారి దృష్టి సారించాలని అన్నారు.సీజ్ చేసే నగదు, బంగారం, మద్యం, ఇతర విలువైన ఆభరణాల గురించి మీడియా కు సమాచారం అందించాలని, అదే విధంగా సంబంధిత వ్యక్తులు చేసిన అపీల్ అనంతరం విడుదల చేసే



నగదు వివరాలు సైతం పాత్రికేయులకు అందించాలని, దినికి సంబంధించి ఎప్పటికప్పుడు నివేదిక నిర్ణిత నమూనాలో సమర్పించాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఫ్లైయింగ్ స్క్వాడ్ బందాలు, స్టాటిక్ సర్వేలెన్సు బందాలు, వీడియో సర్వేలెన్సు బందాలతో పాటు తప్పనిసరిగా వీడియో కెమెరా సౌకర్యం ఉండాలని, ప్రతి తనిఖీ వీడియో కేమేరాలో రికార్డు చేయాలని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు గత అనుభవాలను దష్టిలో ఉంచుకొని వలనరబుల్ పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. వలనరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తించే సమయంలో రాజకీయ పార్టీలు కేంద్రం నుంచి వచ్చిన బలగాలకు ఎన్నికలు పూర్తి అయ్యేంతవరకు విధులు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ ఖారె, జెడ్పీ సి. ఈ . ఓ. విజ యలక్ష్మి, డి.పి.అర్ ఓ వి. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-మల్హర్ రావు



మండలంలోని కొండంపేట గ్రామ వార్డ్ సభ్యులు రొడ్డ సరిత, శ్రీనివాస్ తోపాటు వివిధ పార్టీలకు 30మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆయనకు అండగా నిలువాలని బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు.మంథని నియోజకవర్గ అభివద్ధి, ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని ఈసందర్భంగా వారు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డపై గులాభీజెండా ఎగురడం, మధన్నగెలుపు ఖాయమని వారు తెలిపారు.

మహిళలకు బతుకమ్మ పోటీలు

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

నేడు సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణంలో నిర్వహించే సద్దులబతుకమ్మ సందర్భంగా గ్రామంలోని అన్ని వర్గాల మహిళా సోదరీమణులకు బతుకమ్మ పోటీలను నిర్వహిస్తున్నట్లు డప్పు కళాకారుల సంఘం అధ్యక్షుడు బండారి బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. బతుకమ్మ వేడుకలో తెలంగాణ సాంప్రదాయాలు అద్దం పట్టేలా గునుగు, తంగేడు, కట్ల పూలతో చూడటానికి అందంగా ప్రత్యేక ఆకర్షణీయంగా బతుకమ్మను ఎవరైతే తీర్చిదిద్ది తీసుకువస్తారో వారికి ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులను అందిస్తామని డప్పు కళాకారుల సంఘం అధ్యక్షుడు తెలిపారు.

కుంగిపోయిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ బ్రిడ్జి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో మేడిగడ్డ లక్ష్మి బ్యారేజీ శనివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో17, 18, 19, 20గేట్ల వద్ద కుంగి పోయింది. ప్రత్యక్ష సాక్షుల ప్రకారంపెద్ద శబ్దం వినపించిందని తెలిపారు. రూ.లక్ష కోట్లతో నిర్మాణం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో మేడిగడ్డ బ్యారేజీ ముఖ్యమంత్రి కెసిఆర్ శంకుస్థాపన చేయగా2019 జూన్ 21నతెలంగాణ మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్, లంగాణ రాష్ట్ర గవర్నంల్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేపట్టారు. ప్రతిరోజు నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టులో అనేక అవినీతి అక్రమాలు జరగాయని కోడై కూస్తున్న సందర్భంగా శనివారం రాత్రి బ్యారేజీ కుంగిపోవడం జరిగింది. సంఘటన స్థలానికి అధికారులు చేరుకొని పరిశీలించారు. మేడిగడ్డ బ్యారేజీ లో 10 టిఎంసీల లో నీరు ఉండడంతో ఏం చెప్పలేమనితెలిపారు. సంఘటన స్థలంలో మహాదేవపూర్ సిఐ, ఎస్ఐలు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

క్రీడా స్ఫూర్తితో పోటీ లో విజయం సాధించాలి

నవతెలంగాణ- ములుగు



క్రీడా స్ఫూర్తితో పోటీ లో విజయం సాధించాలని జిల్లా వైద్యదికారి అల్లేం అప్పయ్య క్రీడాకారులకు సూచించారు. దసర క్రీడోత్సవాల సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య, భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ల ఆద్వర్యంలో శనివారం నిర్వహిస్తున్న ములుగు వెంకటాపూర్ మండలాల క్రీడోత్సవాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ లు ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం నిరుద్యోగ యువత సమస్యలపై ఆందోళన పోరాటాలను నిర్వహిస్తూ యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసి ఎంతో మంది యువకులను మంచి మార్గంలో నడిపించిన ఘనత డివైఎఫ్ఐ కి ఉందన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని గుర్తించి క్రీడా నైపుణ్యతను పెంచి యువతను ముందుకు నడిపించాలని,తెలంగాణ ప్రభుత్వం కనీసం స్పోర్ట్స్ డెవలప్మెంట్ కి నిధులు కేటాయించి క్రిడలను అభివద్ధి చెయ్యాలని అన్నారు.వారిలో నైపుణ్యతను గుర్తించి యువతలో మానసిక ఉల్లాసం ,స్నేహం మంచితనం వైపు నడిపించడం కోసం క్రీడలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి నాయకులు సునిల్ యుగేందర్ చంటి కుమార్ శీను తదితరులు 200 మంది యువకులుపాల్గొన్నారు.

ప్రగతి భవన్ పాలన కావాలా ప్రజల వద్దకే పాలన కావాలా..

నవతెలంగాణ-ములుగు



ప్రగతి భవన్ పాలన కావాలా ....ప్రజల వద్దకే పాలన కావాలా.. ఒక్క సారి తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూపేదలు కష్టాల్లో ఉంటే బయటికి రాని వాళ్ళు ఓట్ల కోసం మిడుతల దండు లాగా గ్రామాల్లోకి వస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ములుగు వస్తే బిఆర్ఎస్ నాయకులకు అంత ఉలికి పాటు ఎందుకు అని, రాహుల్ గాంధీ ని విమర్శించే స్థాయి అర్హత లేని వారు మాట్లాడడం సిగ్గుగలేద అని ప్రశ్నించారు. ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబమని, స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో లేని వాళ్ళు ఉద్యమం కుటుంబం అని చెప్పుకోవడం భదాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తామన్నారు.

దసరా పండుగ సందర్భంగా సొంత ఊర్లకు వెళ్లే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలి

నవతెలంగాణ-గణపురం

దసరా పండుగ సందర్భంగా ప్రజలు ఇంటికి తాళాలు వేసి వారి యొక్క స్వంత గ్రామాలకు వెళ్లి తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం ఇవ్వాలని మచ్చ సామర్థ్యం తెలిపారు శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దసరా సద్దుల బతుకమ్మ సందర్భంగా పాఠశాలలకు సెలవులు ఉన్నందువల్ల తల్లిదండ్రులు, పిల్లలు, కుటుంబ సభ్యులు కలసి విహారయాత్రలకు వెళ్లడానికి అవకాశం ఉందన్నారు ఎవరైనా ఊరికి వెళ్లేటప్పుడు మీ ఇంట్లోని విలువైన వస్తువులను, బంగారము, డబ్బులను మీ వెంట తీసుకుని వెళ్లాలని, లేదా బ్యాంకు లాకర్లో దాచి వెళ్లాలని లేకుంటే ఇంట్లో ఎవరినైనా ఉంచి వెళ్లాలని తెలిపారు. మీ ఇంటి పరిసరాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు లేదంటే ఇంటి పక్క వారికి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

అమ్మభవాని కమిటీ ఆధ్వర్యంలో చండీహోమం.. మహాఅన్నదానం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో శనివారం అమ్మ భవాని కమిటీ వారు నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గ భవానిమాత అమ్మవారివద్ద చండి హోమం, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈపూజల్లో ఎంపీటీసీ మమతా, మాజీ సర్పంచ్ మెంగాని మాధవి, ధర్మకర్త అడపా సమ్మయ్య, భవాని కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ పూలకు భలే గిరాకీ

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రతి సంవత్సరం దసరా సందర్భంగా పురస్కరించుకొని తెలంగాణ ప్రాంతంలోముఖ్యంగా మహిళలు దసరా పండుగ తో పాటుసద్దుల బతుకమ్మను మహిళలుగౌరీ వ్రతంగా కొలుస్తూసద్దుల బతుకమ్మను ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య 9 రోజులపాటుసద్దుల బతుకమ్మను మహిళలుఎంతో ఇష్టంగా ఆటపాటలతో జరుపుకుంటున్నారు ఈ సందర్భంగాగతంలోఅటవీ ప్రాంతంలోతంగేడు పూలుఅల్లిపోలుచెరువులు కుంటల్లోదొరికేవిప్రస్తుతంతంగేరి పూలుదొరకకపోవడంతోగత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం తంగేడు మొక్కలనుపంపిణీ చేయడం జరిగింది ప్రస్తుతంఅవి అందుబాటులో రాకపోవడంతోపూలు పూయకపోవడంతోటేకు పూలుబంతిపూలుజాజిపూలు ఇతర పోలుమార్కెట్లో రావడంతోఎంత రేటు అయినా పెట్టిబతుకమ్మను పేర్చిమహిళలు ఆటలాడుతున్నారుప్రస్తుతం మార్కెట్లోకిలో బంతిపూలు 100అల్లిపుల్ల కట్టకు 160జాజిపూల కట్టకు 150టేకు పూలుఅడవిలో తీసుకొని తీసుకువచ్చి వివిధ రకాలరంగులతో బతుకమ్మలు పేరుస్తున్నారు.



ఎవరు ఎన్ని కుట్రలు చేసినా మంథని లో ఎమ్మెల్యే గా గెలిచేది పుట్ట మధుకర్



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిని .రాకేష్ ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ పార్టీ నియోజవర్గం సీనియర్ నాయకులు మహాదేవ పూర్ సర్పంచ్ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి బి ఆర్ ఎస్ మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపతి బాపు మాట్లాడుతూ రైతుల గురించి సబండ వర్గాల గురించి అలోచించి బి ఆర్ ఎస్ పార్టీ మ్యానిఫెస్టో ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అద్భుతంగా రూపొందించారన్నారు. అదేవిధంగా మంథని నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ ౧ పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవా అభివద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రత్యేక మేనిఫెస్టోను కూడా రూపొందించడం జరిగిందిన్నారు. సూరారం గ్రామంలో కూడా నాలుగురు నిరుపేద యువతులకు మంథని లో పుట్ట మధు శైలజ ఆధ్వర్యంలో వివాహం జరిపించారన్నారు. అదే విధంగా ఎవరైతే బడుగు బలహీన వర్గాల విద్యార్థులు హైదరాబాదులో చదువుకుంటున్నారు వారికి ఉద్యోగం వచ్చేవరకు సొంతంగా అమీర్ పేట, దిలుషుకు నగర్ లో రెండు హాస్టల్స్ సొంతలి ఖర్చులతో రెండు హాస్టల్స్ ఏర్పాటు చేసి సేవలందిస్తానని ముందుకు రావడం జరిగింది. సేవ చేసే నాయకునికి మరొకసారి అవకాశం కల్పించి మంథని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో పుట్ట మధుకర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు , మార్కెట్ కమిటీ చేర్ పర్సన్ పెండ్యాల మమత మనోహర్ , సూరారం సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రాజిరెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ , మహదేవ పూర్ ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కారేంగుల బాపు రావు, కురతోట శ్రీ హరి, తడకల రమేష్, రవి సాగర్ మోహన్ రెడ్డి , రమేష్ రెడ్డి, సూరారం బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షునిగా అస్రార్ ఖురేషి నియామకం



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

బ్లాక్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షునిగా అసురర్ ఖురేషి నియామకమైనట్లు శనివారం అస్రార్ ఖురేషి ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఫాజిల్ నియామకపుత్రాన్ని అందించినట్లు తెలిపారు. ఏఐసీసీ కార్యదర్శి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షునిగా నియమించినట్లు తెలిపారు. తన నియమాకానికి సహకరించిన యువ నాయకుడు వర్దిల్లా శ్రీనుబాబు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ సెల్ అధ్యక్షులతోపాటు సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులకు కతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కషి చేస్తూ మంథని నియోజక వర్గంలో శ్రీధర్ బాబు భారీ మెజారిటీతో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని వెల్లడించారు.

వేలాడుతున్న విద్యుత్ వైర్లు పట్టించుకోని విద్యుత్ అధికారులు
షార్ట్ సర్క్యూట్ కాకుండా కర్ర పాతిన రైతు



నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని ఎలేటి రామయ్య పల్లి గ్రామ సమీపంలో విద్యుత్ వైర్లు కిందకి వేలాడుతూ ఉండడంతో స్పందించిన గ్రామానికి చెందిన రైతు కనుకల రామిరెడ్డి కర్రనుపాతి వైర్లను షార్ట్ సర్క్యూట్ కాకుండా కర్రను ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ చిట్యాల మండల కేంద్రం నుండి మొగుళ్ళపల్లి జమ్మికుంట వైపు వెళ్లే వాహనాలకు వైర్లు తాగి షార్ట్ సర్క్యూటివ్ అవుతున్నాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అనేక సందర్భాల్లో విద్యుత్ అధికారులకు తెలిపినప్పటికీ పట్టించుకోవడంలేదని తెలిపారు షార్ట్ సర్క్యూట్ కావడం వల్ల ఆ లైన్ లో ఉన్న మోటారు కాలిపోతున్నాయని తెలిపారు. స్పందించిన రైతు కర్ణ సహాయం ఏర్పాటు చేసి వైర్లను పైకి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి ఒక పోల్ ఏర్పాటు చేసి వైర్లను కిందికి రాకుండా ప్రమాదం ప్రమాదాలు జరగకుండా చూడాలని రైతు వేడుకుంటున్నాడు.

ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ లోని శ్రీ గర్భగౌరీ సంస్థాన్ సేవా సమితి వారి ఆధ్వర్యమున ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు, మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో శనివారం రోగులకు ఉచితంగా పండ్లను పంపిణీ చేశారు. గర్భదోషాలను తొలగించి మాతత్వాన్ని ప్రసాదించే సంతానలక్ష్మి గా వెలసిన శ్రీ గర్భగౌరీ అమ్మవారి వరప్రసాదంగా ఈ ఉచిత పండ్ల పంపిణీ సేవా కార్యక్రమాన్ని ఇకనుండి విరివిగా చేయనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు మరియు సంస్థాన్ అధ్యక్షులైన బ్రహ్మశ్రీ మాడుగుల చంద్రశేఖరశర్మ అన్నారు. డాక్టర్ శ్రీ గంటా చంద్రశేఖర్ గారి పర్యవేక్షణలో ఆసుపత్రి సిబ్బంది సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో కేదారి నాగరాజు, ఆన్కారి అనీల్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీ మోటం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మేరుగు నరసింహస్వామి, పాలక కమిటీ సభ్యులు పోత రామకష్ణ, కే.రాములు పాల్గొన్నారు.

వాగ్దేవి పాఠశాల ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-మల్హర్ రావు

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన తాడిచెర్లలో ప్రతిస్థాపించిన దుర్గామాత ఆవరణలో శనివారం అమ్మవారు సరస్వతీ మాతగా దర్శనం ఇవ్వడంతో. మహిళ సందర్శకులు కుంకుమ పూజ నిర్వహించారు. వాగ్దేవి విద్యాలయం యాజమాన్యం అధ్వర్యంలో రెండు వందల మందికి అన్నదానం చేసినట్లుగా పాఠశాల కరస్పాండెంట్ రాగం కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ బూడిద సదానందం, ట్రేసర్ పైడకుల రామ్ ప్రసాద్,భవాని దీక్ష పరులు అఖిల్, రాఘు, మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఇరువర్గాలు దాడి చేసుకున్న ఘటనలో పలువుపై కేసు నమోదు.

నవతెలంగాణ-చిట్యాల

ఇరువర్గాలు దాడి చేసుకుని కొట్టుకున్న సంఘటనలో పలువురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జంగిలి రమేష్ తెలిపారు శనివారం ఆయన తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని చింతకుంట రామయ్య పల్లె గ్రామానికి చెందిన సర్పంచి ముకిరాల మధు వంశీకష్ణ,వేణు, అదే గ్రామానికి చెందిన మడికొండ రవీందర్రావు, దేవేందర్, శ్రీనివాస్రావులు వ్యక్తిగత కారణాలతో దూషించుకొని పరస్పర దాడి చేసుకున్న సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది బాధితుల ఫిర్యాదు మేరకు ఇరువురు ఇచ్చిన పిటిషన్ల పై దర్యాప్తు చేస్తూ కొంతమంది పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మిస్సింగ్ కేసు నమోదు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కమ్మల రమేష్ (26) వ్యక్తి తేదీ 20వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు బయటకు వెళ్లి వస్తా అని చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు కావున కమ్మల మల్లయ్య పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ రాజ్ కుమార్ తెలిపారు. వివరాలలోకి వెలితే 20వ తేదీన 2 బస్టాండ్ కు పోయి వస్తా అని చెప్పి ఇంట్లో కెళ్ళి బయటికి వెళ్ళన కమ్మల రమేష్ ఇప్పటికి ఇంటికి రాలేదు కావున అతనిపై మహాదేవపూర్ ఎస్ ఐ ఎన్ రాజ్ కుమార్ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ-గణపురం

రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు శనివారం మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జిట్టబోయిన సాంబయ్య అధ్యక్షతన బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కెసిఆర్ కుటుంబానికి చమర గీతం పాడాలన్నారు 9 సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని దోచుకున్నాడన్నారు రాష్ట్రంలో కొనసాగిన పథకాలు మొత్తం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినవి అయినప్పటికీ కేంద్రం ఇచ్చినవని ప్రచారం చేయకుండా మోసం చేశాడన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మంద మహేష్ మాదాసు మొగిలి మార్క మొగిలి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

పుట్ట మధుకు మరొక సారి అవకాశం ఇవ్వాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల పరిధిలోని ఎన్కపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ భూపాల్ పల్లి జడ్పీ చైర్పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ ఆదేశాల మేరకు ఇంటింటికి బీఆర్ఎస్ మేనిఫెస్టోలి కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లింగంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఓడిన గెలిచిన స్థానికంగా ఉండే పుట్ట మధుకర్‌కు మరొకసారి ఎమ్మెల్యేగా అవకాశంఇవ్వాలని ప్రజలను కోరారు..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిష్టయ్య , సింగిల్ విండో డైరెక్టర్ మాధవ రావు, మురుకుట్ల రాజు , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరీ దేవి అలంకరణలో కెటిపిపి లో కొలువుదీరిన దుర్గాదేవి



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు లో బాగంగా చీఫ్ ఇంజనీర్ ముస్త్యాల సిద్దయ్య దంపతుల ఆధ్వర్యంలో కెటిపిపి దుర్గాదేవి ఉత్సవ కమిటీ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంటు సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి 7 రోజులు నిత్యపూజలు జరిపించారు అనంతరం అన్నదాన కార్యక్రమాలు హెూమగుండాలు కాల్చి అంగరంగ వైభవంగా నిర్వహించారు విద్యుత్ ఉద్యోగులు అన్ని కుటుంబాలను సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆడుతూ పాడుతూ విధులు నిర్వహించేలా క్షేమంగా ఉండేలా చూడాలని ఆ దుర్గాదేవి ని పూజించారు. సూపరింటెండెంట్ ఇంజనీర్స్ జె. రామకష్ణ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్లాంటు లోపల అన్ని ఏరియాల్లో ప్లాంటు ఆవరణ కెటిపిపి కాలనీ వీదుల్లో ఊరేగింపు జరిపించి నిమజ్జనానికి తరలించారు ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు కోల్ హ్యాండ్లింగ్ ప్లాంటు అధికారులు, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వాచాతిపల్లి గ్రామ ప్రజల పోరాటానికి అభినందనలు
తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్.

నవతెలంగాణ -మహాముత్తారం

తమిళనాడు రాష్ట్రంలోని వాచాతిపల్లి గ్రామ ప్రజల పోరాటానికి అభినందనలు తెలియజేస్తూ కార్యక్రమాలు జరపాలని ఏఐకేఎస్, వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్, మహిళా సంఘం, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీలు ఉమ్మడిగా ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్ అధ్యక్షతన మహా ముత్తారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్. మాట్లాడుతూ.. వాచాతి పల్లి గ్రామ ప్రజలకు వారికి అండగా సపోర్టుగా నిలబడిన ట్రైబల్ అసోసియేషన్ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం మహిళా సంఘం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘాలకు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ అభినందనలు ధన్యవాదాలు తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవేని ప్రవీణ్ ,బంధం నరేష్ ,మారబోయిన సమ్మయ్య, కేశవ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వాచాతి గ్రామ ప్రజల పోరాటాన్ని అభినందిద్దాం

నవతెలంగాణ-వాజేడు

తమిళనాడు రాష్ట్రంలోని వాచాతి గ్రామ మహిళల వీర పోరాట అభినందన సభ వాజేడు మండలంలోని మండపాక గుడిసెల కేంద్రం వద్ద ఆదివాసీ గిరిజన సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సభ జరిగింది.తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘ జిల్లా అధ్యక్షులు పునేమ్ నగేష్ అధ్యక్షణ జరిగింది. దీనికి ముఖ్య ఆతిదిగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్ హాజరయి మాట్లాడుతూ మహిళలపై అత్యాచారము మరియు గ్రామ ప్రజలపై కనికరం లేని అఘాయిత్యాలకు పాల్పడిన గ్యాంగ్ రేప్ నేరస్తులపై వాచాతి వీర మహిళలు అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించారని తెలుపుతూ,మద్రాస్ హైకోర్టు నేరస్తులైన పోలీసు, అటవీ మరియు రెవెన్యూ అధికారులను శిక్షించింది.అత్యాచార బాధితులకు 10 లక్షల రూపాయల పరిహారము ఇవ్వాలని కోర్టు ఆదేశించిందని,బాధితులైన ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కూడా కోర్టు ఆదేశించిందని అన్నారు. అంతేకాకుండా సంబంధిత కలెక్టర్, సూపర్డెంట్ ఆఫ్ పోలీస్, జిల్లా అటవీ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. తమిళనాడు ప్రభుత్వము వీరిపై తక్షణం చర్యలు తీసుకోవాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుడి క్రిష్ణ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి, ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గొంది రాజేష్, దుగ్గి చిరంజీవి, కొప్పుల రఘుపతి, వంక రాములు, ఇర్ప శ్రీను, ముత్తయ్య, తొలం కష్ణయ్య, తోట్ట కష్ణారావు, పున్నం క్రిష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్, పిఆర్వో రవితేజలకు పరామర్శ



నవతెలంగాణ-ములుగు

గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ములుగు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, జడ్పీ చైర్మన్ పిఆర్ఓ జంగిల్ రవి తేజను జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పరామర్శించారు. లక్ష్మణ్ బాబు శనివారం వారి స్వగహాలకు వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తలు తీసుకోవాలని ,వైద్యుల సలహాలు తప్పకుండా పాటించాలని సూచించారు. త్వరగా కోలుకుని ఎన్నికల ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపుపై కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గండ్ర కొట సుధీర్, ములుగు టౌన్ అధ్యక్షులు చెన్న విజయ్, తహర్ పాషా,జిల్లా యువజన అధ్యక్షులు కోగిల మహేష్,ఎంపీటీసీ రమేష్,అరెందుల కుమార్, అప్పిరెడ్డి, రమణారెడ్డి, తోట రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించాలి

సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలి
సీజ్ చేసిన వివరాలు ప్రెస్‌కు అందించాలి
వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించే తనిఖీల్లో పట్టుబడే నగదు, బంగారం సీజ్ చేసేటప్పుడు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర డీజీపీ అంజని కుమార్,ఇతర రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు, ఎంసిఎంసి, నగదు, బంగారం పట్టివేత, సి-విజల్ యాప్, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్‌తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, రాజకీయ పార్టీల, అభ్యర్థుల నుంచి వచ్చే ఫిర్యాదులకు తప్పనిసరిగా తీసుకున్న చర్యలపై లిఖిత పూర్వక సమాధానం అందించాలని సూచించారు. ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి సువిధ యాప్ ద్వారా, ఆఫ్ లైన్‌లో వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని, క్షేత్రస్థాయిలో జరిగే ఎన్నికల ప్రచారంలో వినియోగించే ఆడియో, వీడియోలను పరిశీలించి ఎంసిఎంసి. ధృవీకరించాలని, ప్రతి రోజూ ఎంసిఎంసి, సువిధ యాప్, అఫ్ లైన్ దరఖాస్తులపై ఎన్నికల అధికారి దృష్టి సారించాలన్నారు.ఎన్నికల సమయంలో నిర్వహించే తనిఖీల్లో నగదు, బంగారం సీజ్ చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై క్షేత్రస్థాయి అధికారులకు సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో సంబంధిత వ్యక్తులకు సీజ్ చేస్తున్న నగదు, బంగారం వివరాలు, ఎక్కడ అప్పీల్ చేయాల్సి ఉంటుంది అనే అంశాలను తెలియజేస్తూ, సంబంధిత అధికారి వివరాలు, రశీదు తప్పనిసరిగా అందించాలన్నారు. సీజ్ చేసిన బంగారం, నగదు 10 లక్షల కంటే తక్కువైతే వెంటనే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌కు అప్పగించాలని, 10 లక్షల కంటే ఎక్కువ నగదు సీజ్ చేస్తే ఐటీ అధికారులకు అప్పగించాలని అన్నారు. సదరు నగదుపై వచ్చే అపీల్‌లను సంబంధిత గ్రీవెన్స్ సెల్, ఐటీ అధికారులు పరిశీలించి నిబంధనలు, ఆధారాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటారన్నారు. ఎన్నికల సమయంలో మనం సీజ్ చేసే నగదు, బంగారం, మధ్యం, ఇతర విలువైన అభరణాల గురించి మీడియాకు సమాచారం అందించాలని, అదే విధంగా సంబంధిత వ్యక్తులు చేసిన అప్పీల్ అనంతరం విడుదల చేసే నగదు వివరాలు సైతం ప్రెస్‌కు అందించాలని, దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు నివేదిక నిర్ణీత నమూనాలో సమర్పించాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలు, వీడియో సర్వేలెన్సు బృందాలతో పాటు తప్పనిసరిగా వీడియో కెమెరా సౌకర్యం ఉండాలని, ప్రతి తనీఖీ వీడియో కెమేరాలో రికార్డు చేయాలని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కార్యాచరణ రూపొందించుకోవాలని, సామాజిక మాధ్యమాలలో ఎన్నికల నిర్వహణపై వస్తున్న వదంతులు, అపోహలను నివృత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, తక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలపై అధిక దృష్టి సారించి పోలింగ్ శాతం పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్రానికి చేరుకున్న కేంద్ర బలగాలను విస్తృతంగా ఉపయోగించాలని, ప్రజలకు ధైర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్రం నుంచి వచ్చిన బలగాలకు ఎన్నికలు పూర్తి అయ్యేంత వరకు విధులు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు.

ఈ వీడియో సమావేశంలో స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, ఎంసిసి నోడల్ అధికారి నర్మద, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నో డల్ అధికారి సుబ్బారావు, ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి ఖుర్షీద్, సమాచార టెక్నాలజీ నోడల్ అధికారి సురేష్, విజిలెన్స్ నోడల్ అధికారి కిరణ్, మహబూబాబాద్ మునిసిపల్ కమి షనర్ ప్రసన్నారాణి తహసీల్దార్‌లు, డిటిలు తదితరులు పాల్గొన్నారు.

11 లక్షల రూపాయలు స్వాధీనం
ఎన్నికల జిల్లా నోడల్ అధికారి సయ్యద్ ఖుర్షీద్

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇప్పటివరకు 7గురి నుండి రూ. 11.3 లక్షలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని సీజర్ డిస్పోజల్ కమిటీ నోడల్ అధికారి, జిల్లా సహకార అధికారి సయ్యద్ కుర్షిద్ తెలిపారు. సీజర్ డిస్పోజల్ కమిటీని ముగ్గురు సభ్యులతో జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో ఎక్స్పెండేచర్ మానిటరింగ్ నోడల్ అధికారిగా జిల్లా సహకార అధికారి, సభ్యులుగా డిఆర్డిఓ, జిల్లా కోశాధికారి ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ నియోజకవర్గంలో ముగ్గురు వ్యక్తుల నుండి 6,35,000 రూపాయలు, డోర్నకల్ నియోజకవర్గంలో నలుగురు వ్యక్తుల నుండి 4,68,640 రూపాయలని సీజ్ చేయడం జరిగిందని ప్రకటించారు. వీటిలో మొత్తం మహబూబాబాద్ నుండి 2 కేసులకు గాను 5.5 లక్షలు, డోర్నకల్ నుండి 1 లక్ష.రూపాయలను విడుదల చేయుటకు పైన నియమించబడిన కమిటీ నిర్ణయించిందని తెలిపారు. మిగిలిన కేసులను కూడా సత్వరమే పరిశీలించి విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు ఎవరు కూడా 50 వేలకు మించి నగదు, పది వేలకు మించి వస్తుసామగ్రి మద్యం తీసుకెళ్లరాదని అలా తీసుకెళ్లవలసి వస్తే తగిన ఆధారాలతో తీసుకెళ్లాలని తెలిపారు. సీజ్ చేసిన వస్తువులు/డబ్బులు విషయంలో విడుదల కోసం తమ అభ్యంతరాలను తగిన ఆధారాలతో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలన నోడల్ అధికారి, జిల్లా సహకార అధికారి ఫోన్ నెంబర్ 91001 15688లో సంప్రదించాలని తెలిపారు.

అభివృద్ధికి చిరునామా 'దయాకర్ రావు'

కాంగ్రెస్‌కు అభ్యర్థులే దొరకడం లేదు
రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం
మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-పెద్దవంగర

అభివృద్ధికి చిరునామాగా ఎర్రబెల్లి నిలుస్తారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలోనే గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. గత 60 ఏళ్లుగా ప్రతిపక్షాలు చేసిన అభివృద్ధి శూన్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో నన్ను ఓడించేందుకు రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నాడని, నేను పాలకుర్తిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలే నన్ను భారీ మెజార్టీతో గెలిపిస్తాయని పేర్కొన్నారు. నాపై పోటికి కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి దొరకడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజలు అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అంధకారంలోకి వెళ్లినట్లేనని విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బూత్ స్థాయిలో కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని కొరిపల్లి, ఉప్పెరగూడెం గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి ఎర్రబెల్లి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, పాలకుర్తి యాదగిరిరావు, ముత్తినేని శ్రీనివాస్, సుధాకర్, బొమ్మెరబోయిన రాజు, విశ్వనాథుల జ్ఞానేశ్వర చారి, దుంపల సమ్మయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ షర్ఫుద్దీన్, మేకల శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న యువత

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలో బతుకమ్మ పండుగ సందర్భంగా బేడి చెరువుతో పాటు, బంగారు కత్వ, గుంటి చెరువు సమీపంలోని చెరువుల దిగుడుమెట్లు, బతుకమ్మ ఆడుస్థలములను గ్రామ పంచాయతీ సిబ్బందిచే గత రెండు రోజుల నుండి శుభ్రపరచడం జరిగింది. కానీ నిన్న రాత్రి కొంతమంది వ్యక్తులు గతంలో చేసిన మాదిరిగానే మద్యం తాగి ఖాళీ సీసాలు మెట్లపై పగలగొట్టడం, ఖాళీ సీసాలను చెరు వులో వేయడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి ఆలేటి శ్రీనువాస్ మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు బతుకమ్మలతో వస్తారని, చెరువుల సమీపంలో మద్యం త్రాగకూడదని, తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



నవతెలంగాణ-నర్మెట్ట

మండల కేంద్రంలోని గండిరామవరం గ్రామంలో శుక్రవారం సాయంత్రం విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే నీల రాజు కుమారుడు నీల అజయ్ (17) హన్మకొండ కృష్ణవేణి కాలేజీలో ఇంటర్ చదువుతున్నాడు. దసరా సెలవుల నిమిత్తం తన గ్రామానికి గురువారం వచ్చాడు. పొలం పని మీద బావి దగ్గరకు వెల్లి పక్కన ఉన్న పొలంలో కరెంట్ ఉండడంతో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై మృతి చెందాడు. వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

మరిపెడలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ శనివారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ క్రమంలో ఆనేపురంలో చిన్న చంద్రు నాయక్, పెద్ద చంద్రు నాయక్‌లను, గాలి వారి గూడెంలో చలమల్ల నరసింహారెడ్డిని, ఎడ్జల్ల గ్రామంలో నూకల శ్రీరంగారెడ్డిని, మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని పాను గోతు లక్ష్మీపతి, ఇతర గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొంత మందిని నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యే వెంట మహబూబాబాద్ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుగులోతు వెంకన్న, గూగులోత్ రాంబాబు, తేజావత్ రవీందర్, నారెడ్డి సుదర్శన్ రెడ్డి, దిగిజర్ల శ్రీనివాస్ ఉన్నారు.



రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి

- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-కాజీపేట

ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటూ ఉద్యోగులకు అండగా పనిచేశా నని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాజీపేట లోని రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విస్తతస్థాయి సమావేశం శనివారం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ ఉద్యోగులు రిటైర్డ్ అయినప్పటికీని రైల్వేను అభివద్ధి చేయడంలో వారిపాత్ర ఎంతో ఉందన్నారు. కార్మిక పక్షపాతి ఉద్యోగ పక్షపాతి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా తాను వచ్చానన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల తీపి గుర్తులు చేదు అనుభవాలు తమకు తెలుసన్నారు. రిటైర్డ్ ఉద్యోగులంతా ఒక్క గూటికి రావడం చాలా సంతోషకరమని, మీరందరూ ఆశీర్వదిస్తే గతంలో కన్నా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తానని ఈసారి కూడా నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే పెన్షనర్ వెల్ఫేర్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శంకర్రావు, శాస్త్రీ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి



నవతెలంగాణ-హసన్‌పర్తి

నిరంతరం ప్రజా రక్షణ కోసం పాటుపడి తమ జీవితాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి అన్నారు. వరంగల్ నగర పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా ఆదేశాల మేరకు నగరంలో పోలీసు అమరవీరుల జ్ఞాపకార్థం నిర్వహించిన రక్తదాన శిభిరానికి హాజరైన హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధిలోని రక్తదాతలను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు తమ కుటుంబాలను లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజా సేవలో నిరంతరం నిమగ్నమై పని చేస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వృథాకావన్నారు. వారి ఆశయ సాధన కోసం యువత పోలీసులకు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్, ఏఎస్సై జనార్ధన్, హెడ్‌కానిస్టేబుల్ మల్లికార్జున్, రక్తదాతలు జన్ను కిషన్, రాంబాబు, తాళ్ల మధు, రంజిత్, ఇమ్మడి రాజేష్, ఆరెపల్లి శ్రావణ్, బోడ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమాదిగ రథయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పర్వతగిరి

ఈనెల 24న వర్ధ న్నపేటలో జరగబోయే మందకృష్ణ మాదిగ రథ యాత్రను విజయవం తం చేయాలని ఎమ్మా ర్పీఎస్, ఎంఎస్‌పీ నియో జకవర్గ ఇంచార్జీ మాసాని గోపాల్ పిలుపునిచ్చారు. శనివారం పర్వతగిరి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ముఖ్య నాయకుల సమావేశంను జిల్లా ధర్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోలి సుధాకర్, తాళ్ల రమేష్, బొట్ల రవికుమార్, బొట్ల కుమారస్వామి, చిన్నపెల్లి వెంకన్న, ఆబర్లవంశి,పోలేపాక కళ్యాణి, సంకి నేని సంతు, బోట్ల సుధాకర్, బొక్కల సమయ, లింగాల యాకయ్య, హ ర్షం రాజు తదితరులు పాల్గొన్నారు.

లైన్ ఇన్‌స్పెక్టర్ మురళికి సన్మానం

నవతెలంగాణ-వేలేరు

వేలేరు సబ్ స్టేషన్ లో పనిచేస్తున్న లైన్ ఇన్సిపెక్టర్ మురళి 30 వసంతాల సర్వీస్ పూర్తి చేసుకున్న సందర్భంగా వేలేరు లైన్‌మెన్ మహేందర్ ఆధ్వర్యంలో అతనిని సబ్ స్టేషన్ సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో లైన్‌మెన్‌లు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, జెఎల్‌ఎంలు నవీన్, నరేష్, సురేష్, కట్టర్స్ ప్రవీణ్, సతీష్, శ్రీనివాస్, ప్రవీణ్, ఆపరేటర్‌లు రంజిత్, అనిల్, సర్పంచ్ మాధవరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-పర్వతగిరి

బీ ఆర్ ఎస్ ప్రజల్లోకి తీసుకెళ్లాలని జమాల్ పురంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి రవి ఆధ్వర్యంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. జరిగింది ఈ కార్యక్రమంలో బాగంగా ఆరూరి రమేష్ కొరకు రోజువారి ఇంటింటి ప్రచారం కొనసాగించాలని, బిఆర్ఎస్ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి వెళ్ళి అవగాహన కల్పించాలని తీర్మానం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బండి సాయిలు, వెంకట్ రాజు, గోపరాజు సారయ్య, కారింగుల అరవింద్, బాల్లె రవి, జిల్లా అనిల్, గోదారి వీరన్న, బి.మల్లేశం, టీ.సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

కొనారెడ్డి చెరువును సందర్శించిన కొండేటి శ్రీధర్

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట పట్టణంలోని కోనారెడ్డి చెరువు కట్టను శనివారం వర్ధన్నపేట మాజి శాసన సభ్యులు, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ సందర్శించి చెరువు కట్ట, మత్తడి నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సం దర్భంగా కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ కట్ట మరమ్మతులో నాణ్యత ప్రమాణం పాటించడం లేదని ఆరోపించారు. కోనారెడ్డి చెరువు మత్తడిఎత్తు తగ్గిస్తే నీటి మట్టం తగ్గి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రూ.14 కోట్ల వ్యయంతో చేపడుతున్న పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేస్తే భవిష్యత్తులో చెరువు దెబ్బ తినే ప్రమాదం ఉందని మూ డేళ్లు అవుతున్నా పనులు నత్తనడకన సాగడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువు మత్తడి తగ్గించడంపై ఉన్నత అధికారులు స్పందించి సంబంధిత అధికారులపై చర్య తీసుకోవాలని లేకుంటే బిజెపి పార్టీ అధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతానని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు చీటూరి రాజు, జిల్లా ప్రచార కార్యదర్శి పిట్టల రాజు, వర్ధన్న పేట పట్టణ పూర్వ అధ్యక్షులు కొండేటి సత్యం, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దురీ రాజ్ కుమార్, దేవేందర్ రావు పాల్గొన్నారు.

దేవి నవరాత్రి ఉత్సవాల్లో మహా అన్నదానం

నవతెలంగాణ-కాశిబుగ్గ

దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శనివారం వెంకట్రామ జంక్షన్ సమీపంలోని శ్రీ కనకదుర్గ మాత దేవాలయంలో మహాఅన్నదానా కార్యక్రమాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాష్ ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిరికొండ వెంకటేశ్వర్లు, సురేష్‌కుమార్, వేణు, ప్రభాకర్,శారద,కీర్తి,ఉమా,సురేందర్, జగన్నాథచారి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మట్టెవాడ : 26వ డివిజన్ గిర్మాజీపేటలో న్యూ ఇండియన్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువైన దుర్గాదేవి అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కాలనీ వాసుల సహకారంతో (సిఐటియు) అనుబంధ ఆల్ షాప్స్ గుమస్తాల అధ్యక్షుడు పెండం కుమారస్వామి ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

పర్వతగిరి : దేవి నవరాత్రి ఉత్సవాలో భాగంగా మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి దేవాలయం దగ్గర నెలకొల్పిన దుర్గామాత విగ్రహం వద్ద శనివారం సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు అన్నప్రసాద వితరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, బీఅర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్, మాజీ ఎంపీపీ రంగు రజిత, బరిగెల విజయ, మెరుగు వెంకన్న, నాగుల బాబు, చిదురు రజిత, శనిగరం శశిరేఖలు పాల్గొన్నారు.

సుమతిరెడ్డిలో బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంతసాగర్ సుమతిరెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగానిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.రాజశ్రీరెడ్డి మహిళా అధ్యాపకురాంద్రతో కలిసి రంగురంగు పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి గౌరమ్మను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఐ.రాజశ్రీరెడ్డి మాట్లాడుతూ పూలను పూజించే గొప్ప సంస్కృతిలో స్త్రీ ఔన్నత్యాన్ని తెలిపే గొప్ప పండుగ బతుకమ్మ పండుగన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మహెందర్‌శర్మ, డాక్టర్ ఇ.సుదర్శన్, డాక్టర్ ఎన్.శ్రీవాణి, ఏవోవేణుగోపాలస్వామి, అధ్యాపకురాళ్లు విద్యార్థినీలు పాల్గొన్నారు.

పలువురికి చల్లా పరామర్శ

గీసుగొండ : మండలంలోని గీసుగొండ మాజీ సర్పంచ్ కోల కుమారస్వామి తల్లి వరలక్ష్మి కొద్దిరోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శి, అనారోగ్యంతో బాధపడుతున్న కోనయమాకులకు చెందిన గుండెకారి సాంబరాజు, యాదగిరి, శిరీష, అశోక్ లను కలిశారు.

మద్యం మత్తులో యువకుడి వీరంగం

- ఆందోళనలో కాలనీవాసులు, వాహనదారులు
- అప్రమత్తమైన పోలీసు



నవతెలంగాణ-హసన్‌పర్తి

కాకతీయ యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధి ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు వద్ద కరీంనగర్-హన్మకొండ ప్రధాన రహదారిపై మద్యం మత్తులో ఓ యువకుడు వీరంగం చేశాడు. ప్రధాన రహదారిపై నడిరోడ్డుపై నిల్చొని ఇరువైపుల ప్రయాణించే వాహనదారులకు, కాలనీవాసులకు ఆటంకం కలిగించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సుమారు రెండు గంటల పాటు అక్కడ ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠతో ప్రజలు భయంతో వణికిపోయారు. మద్యం మత్తులో ఉన్న యువకుడు కేకలు వేస్తూ నోటికి వచ్చిన బూతుపురాణంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం స్థానికులను ఆందోళనకు గురిచేసింది. ఇదంతా చూస్తున్న ప్రజలు వీరంగం చేస్తున్న యువకుడిని నివారించలేకపోవడం కొంత ఇబ్బందికరంగా మారింది. అక్కడే ఎన్నికల విధులు నిర్వహిస్తూ చెక్ పోస్టు వద్ద వాహనతనీఖీలు చేస్తున్న పోలీసు సిబ్బంది యువకుడి చేష్టలకు విసిగిపోయారు. మద్యం మత్తులో వీరంగం చేస్తున్న యువకుడిని బెదిరించి అక్కడి నుంచి పంపించడంతో కథసుఖాంతమయ్యింది. ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికి కనీసం బాధ్యతగా ఏ పౌరుడు పట్టించుకోకపోవడమే కాకుండా కనీసం 100డయల్ చేసి నివారణ చర్యలు తీసుకోకపోవడం పౌరుల బాధ్యతారాహిత్యమేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఇప్పటికైనా ప్రతి పౌరుడు బాద్య తగా వ్యవహరించి ఇటువంటి ఆకతాయిల పట్ల అప్రమత్తంగా వ్యవహరించి కనీస బాధ్యతగా పోలీసులకు సమాచారం అందించి నివారణ చర్యలు తీసుకోవాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని సామాజిక వేత్తలు చెబుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆత్మకూర్

మండలంలోని నీరుకుళ్ల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 2005-06 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నీరుకుళ్ళ లోని చెన్నకేశవ స్వామి మినీ ఫంక్షన్ హాల్ లో శనివారం ని ర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులు కలిసిన సందర్భంగా వారి మ ధుర జ్ఞాపకాలను నెమరు వేసుకొని వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపా ధ్యాయు లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు లక్కర్సు రాజు, చందు, రమణాచారి,ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, బలవంతు ల శ్రీకాంత్, శ్యామ్, లకుం రజిని, మాధవి పాల్గొన్నారు.

ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని నాలుగవ వార్డు నందమూరి నగర్‌కాలనీలో కాంగ్రెస్ పార్టీ నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ బూత్ కమిటీ నాయకులతో కలిసి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెట్టిన ఆరు గ్యారంటీ పతకాల గురించి ప్రతి ఇంటికి తిరిగి వివరిస్తూ నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి చేతి గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు, కొల్లి సుబ్బారెడ్డి, కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, బండిశివ, రావుల మహిపాల్ రెడ్డి, ఈదునూరి దిలీప్, రామారపు శిరీషరాము, ఎడ్ల వెంకన్న, పేరాల ఉపేందర్, అబ్బాదాసు గౌతమ్, ముద్రబోయిన శ్రీకాంత్, కొంగర దినేష్, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయం అని వర్ధన్నపేట నియోజకవర్గం సీనియర్ మహిళా నాయకురాలు తొర్రి పద్మ యాదవ్ అన్నారు. మండలంలోని మాల్య తండాలో శనివారం గడప గడప తిరుగుతూ సోనియా గాంధీ ఇచ్చిన 6 గ్యారంటీ లను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాల్యాతండా యూత్అధ్యక్షుడు వెంకన్న నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అరూరి గెలుపే లక్ష్యంగా ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-ఐనవోలు

బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ గెలుపే లక్ష్యంగా రాంనగర్‌లో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుప్పెల్లి కొమురయ్య, బూత్ కన్వీనర్ బుర్ర సురేందర్, జలగం ఎల్ల కుమార్, ఈద సుధాకర్, ఎండి యాకూబ్, ఆకులపల్లి సాగర్, బొమ్మినేని రంగారెడ్డి, బొమ్మినేని రాజిరెడ్డి, కోతి నర్సయ్య, కోతి శ్రీనివాస్, జున్న ఎల్లయ్య,ఉల్లెంగల సూరయ్య, అశోక్, సమ్మయ్య, తీగల రజిత, బర్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.